

16వ పేజీలో...

## మత్స్యవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 21, డిసెంబర్ 2025 16 పేజీలు



2వ పేజీలో...

# ఖమ్మం ఆర్టీఓలో ఏజెంట్ రాజ్యం

### ఏసీబీ దాడితో వెలుగులోకి వచ్చిన వ్యవస్థాగత అవినీతి

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త డిసెంబర్ 20:** ఖమ్మం రోడ్డు రవాణా కార్యాలయం (ఆర్‌టిఓ)లో ఎన్నాళ్లుగానో నడుస్తున్న ఏజెంట్ల వ్యవస్థ అక్రమాలు ఏసీబీ ఆకస్మిక తనిఖీతో బద్దలైంది. ప్రజల నుంచి నేరుగా సేవలు అందాల్సిన కార్యాలయం, మధ్యవర్తుల చేతుల్లో బందీ అయిందన్న అనుమానాలకు ఈ దాడి బలమైన ఆధారాలను చూపించింది.

**ఏసీబీ ఆకస్మిక తనిఖీ..**

13 మంది ఏజెంట్లు అదుపులోకిఏజెంట్లు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో, శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఖమ్మం ఏసీబీ రేంజ్ అధికారులు ఆర్‌టిఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 13 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడం గమనార్హం.లెక్కలేని నగదు, వందల సంఖ్యలో అసలైన పత్రాలుతనిఖీల్లో ఏజెంట్ల వద్ద నుంచి రూ.78,120 లెక్క చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతకన్నా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే!!837 అసలైన వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు ఏజెంట్ల వద్ద ఉండటం. ఇవన్నీ అధికారిక కార్యాలయాల పరిధిలో మాత్రమే ఉండాల్సిన పత్రాలే కావడం గమనార్హం.ఆర్‌టిఓ కార్యాలయంలో పర్యవేక్షణ లోపాలా? లేక మోన సమ్మతమా?హాజరు రిజిస్టర్, నగదు రిజిస్టర్ వంటి కీలక రికార్డులు సరిగా నిర్వహించకపోవడం బయటపడింది.

అనధికార వ్యక్తులు అధికారిక పత్రాలను నిర్వహిస్తున్నప్పటికీ, ఇది ఎలా సాధ్యమయ్యిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది కేవలం నిరక్ష ్యమ్లా? లేక వ్యవస్థలోపల నుంచే ఇచ్చిన మోన సమ్మతమా అన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది.ప్రజలకే నష్టం.. మధ్యవర్తులకే లాభండ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి సేవలు నేరుగా, పారదర్శకంగా అందాల్సిన చోట, ఏజెంట్ల జోక్యం వల్ల సాధారణ దరఖాస్తుదారులు అనవసర



2వ పేజీలో...

# ముక్కోటి ఉత్సవాలకు రండి

### మంత్రి తుమ్మలకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్రావు శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అధికారికంగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2వ పేజీలో...

# జిల్లాలో రహదారి భద్రతకు పటిష్టమైన చర్యలు

**కొత్తగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి నెలలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాలపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి

## జిల్లాలో రహదారి భద్రతకు పటిష్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం రహదారి ప్రమాదాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతుండటంతో పాటు పలువురు గాయాల పాలవుతున్నారని, దీని వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యజమాని మృతి చెందితే అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల బాధలు వర్ణనాతీతమని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నందున వాటి నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా, పోలీస్, అబ్కారి, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు సమన్వయంతో జనవరి నెలలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్స వాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో రహదారి భద్రతకు సంబంధించి చేపడుతున్న చర్యలపై వివరించారు. జిల్లాలో రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రహదారుల వెంట ఏర్పడే గుంతలను పూడ్చేందుకు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు మరమ్మత్తుల కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు. జిల్లాలో రహదారులపై ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను గుర్తించి తగిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే విధంగా తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నూతనంగా మూడు బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని, రహదారి ప్రమాదాల సమయంలో బాధితుల ప్రాణాలను కాపాడడంలో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయని ఆయన అన్నారు. జనవరి నెలలో నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం తీసుకురావడానికి అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మురళి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్‌సైజ్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈనెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత శాఖల అధికారులను శనివారం టెలి కాన్ఫెరెన్స్ ద్వారా ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉండే వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్‌వేల గుండా రాకపోకలను నిషేధించడం, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, లైఫ్ బోట్స్, లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందన్నారు. 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ ఎక్సర్‌సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.

# కేయూ అంతర్‌కళాశాలల అథ్లెటిక్ మీట్ ముగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ శనివారం కేయూ మైదానంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం హాజరై మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి విద్యను అభ్యసించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటను మరోసారి గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తమ రోజువారీ దినచర్యలో వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు స్పోర్ట్స్ కార్యదర్శి ఆచార్య వెంకయ్య ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అందజేశారు. ఈ పోటీలలో దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు అందరికీ వసతి సౌకర్యం యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సోమన్న, డాక్టర్ సునీల్‌రెడ్డి, డాక్టర్ కుమారస్వామితోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఆర్‌టిఓలో 'ఏజెంట్ రాజ్యం'..

(మొదటి పేజీ తరువాయి..)



ఆర్థిక భారాన్ని మోసిన పరిస్థితి స్పష్టమవుతోంది. 'డబ్బులిస్తేనే పని' అన్న భావన బలపడటంతో ప్రజలు వ్యవస్థపై విశ్వాసం కోల్పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి సమగ్ర నివేదిక.. చర్యలపై ఎదురుచూపులుఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు తమ విధులను సమర్థంగా నిర్వర్తించలేదన్న అభిప్రాయానికి ఏసీబీ వచ్చినట్లు తెలుస్తోంది. ఏజెంట్లకు స్వేచ్ఛగా అవ కాశం కల్పించిన అధికారులపై క్రమశిక్షణా, చట్టపరమైన చర్యలు సూచి స్తూ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు అధికారులు తెలిపా రు. లంచాలపై పోరాటానికి 1064ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించవచ్చని అధికారులు మరోసారి గుర్తు చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## ముక్కోటి ఉత్సవాలకు రండి..!

(మొదటి పేజీ తరువాయి..)

సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వం టి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడేలా అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఆర్ట్స్ కళాశాలలో మెగావైద్యశిబిరం నిర్వహణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం చెవు, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల పరిశీలనకు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తీగల ఉదయ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని వైద్యబృందం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో చెవు, ముక్కు, గొంతు అత్యంత కీలకమైన అవయవాలుగా పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అవయవాలపై ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపా రు. అందువల్ల ప్రతీఒక్కరు చెవు, ముక్కు, గొంతు ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయిం చుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారిం చవచ్చని సూచించారు.

# కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ ల అందచేత



**వైరా టౌన్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన కీ. శే పుష్పాల జగన్నాధం ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు మరియు కుటుంభ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు( ఏకరూప దుస్తులు) ఉచితముగా అందించారు. వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల లో ప్రథమ, ద్వితీయ సంవత్సరము చదువుతున్న 70 మంది నిరుపేద విద్యార్థులకు 50 వేలతో ఏకరూప దుస్తులు (యూనిఫామ్) కొని వారికి అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పి రామారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలములో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా ఈరోజు వైరా లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు తమ కుటుంభ సభ్యుల ఆధ్వర్యములో అందించామని, ప్రభుత్వ, పాఠశాలలో, కళాశాలలో చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ కుటుంబము అండగా ఉంటుందని. విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే పేద విద్యార్థులకు యూనిఫామ్ లు అందించిన వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు...

**సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**



సత్తుపల్లి మండలంలో రెండు ప్రదేశాల వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా ప్రజలు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాథమిక చికిత్స చేసి సత్తుపల్లిప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని బేతపల్లి పాఠశాల వద్ద ఇదే గ్రామానికి చెందిన కర్లపూడి శ్రీనివాసరావు నిలుచుని ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి, సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలెట్ రాధాకృష్ణ సంఘటన ప్రదేశానికి చేరుకొని ప్రాథమిక చికిత్స చేశారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కామినేని శ్రీనివాసరావు సైకిల్ పై వస్తూ హనుమాన్ నగర్ వద్ద బ్యాలెన్స్ తప్పి అశోక్ లేలాండ్ ఆటో మీద పడటంతో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి సమాచారం అందుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అనంతరం సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఆవులూరు దుర్గా ప్రసాద్, మూడు జిల్లాల నిరంతర పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజిరుద్దీన్ నుపలువురు గ్రామస్తులు అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ లు పనిచేయాలి

**ఎన్నికల్లో డబ్బు ప్రవాహం పెరగడం ఆందోళనకరం**

**హుజూర్ నగర్ టౌన్, హుజూర్ నగర్ రూరల్, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా స్థానిక సమస్యల పరిష్కారానికి సరైన నాయకత్వంతో పరిష్కరించేలా కృషి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఇక్కడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తో గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించి ,పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు. 146 గ్రామ పంచాయతీలో మెజార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు గెలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఓటమి గల కారణాలను స్థానిక నేతలతో కలిసి సమీక్ష చేసి సమన్వయపరచుకొని రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో ఎక్కువ స్థానా లు గెలిచేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గెలుపోటములు సహజమన్నారు సర్పంచ్ ఎన్నికల్లో గెలు పొందిన ప్రతి ఒక్కరూ గెలిచా మనే గర్వం తో కాకుండా ఒదిగి ప్రజలతో మమేకమై గ్రామ అభి వృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పదవి వచ్చిన తర్వాత బాధ్యత పెరిగింది అనే విషయం గుర్తించి ప్రజలకు సేవ చేయడం ద్వారా పేరు తెచ్చుకో వాలన్నారు. మీరు నేను కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృ ద్ధి చేసేలా కలిసి పని చేద్దాం అన్నారు. స్థానిక ఎన్నికల్లో ధన ప్రభావం బాగా పెరగడం ఎంతో కలిసి ఎంతో కలచి వేస్తుందని రాజకీ యాలు ఇలా దిగజారుడు గా మారటం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులను కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఉగాది పండుగ రోజున పేదలకు రేషన్ కార్డుల ద్వారా ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యం పథకం సీఎం రేవంత్ రెడ్డి నియోజక వర్గంలో ప్రారంభిం చడం తన రాజకీయ జీవితం లో ఎంతో సంతోషాన్ని ఇచ్చిన కార్యక్రమమని పేర్కొ న్నారు. నియోజకవర్గంలో 1500 కోట్లతో పాత వెల్లటూరు వద్ద మహాత్మా గాంధీ లిఫ్ట్, జాన్ పహాడ్ వద్ద 30 కోట్లతో పదివేల ఎకరాలకు నీరు అందించే జవహర్లాల్ లిఫ్ట్ పథకం తోపాటు దొండపాడు బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ తో సాగర్ చివరి రైతు ల వేలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామని అన్నారు. కోట్లాది రూపాలతో పంచాయ తీరాజ్ ఆర్ అండ్ బి నూతన రహదారులు నిర్మిస్తు న్నామని అలాగే విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న జూనియర్ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతుల కోసం 12 కోట్ల రూపాయలను కేటాయిం చామన్నారు. గడ్డిపల్లిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గ కేంద్రం నుంచి మట్టపల్లి వరకు రూ 80 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడు తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి సిటీ స్కాన్ , డయాలసిస్ సెంటర్ తో పాటు రోగుల చికిత్స కోసం అదనపు భవనాన్ని నిర్మించామన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించి 4,800 మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచుల కు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చడం జరుగు తుందని తెలిపారు. మార్చి ఏప్రిల్ నాటికి నియోజకవర్గంలో పేదలకు 3,500 పక్కా ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా గెలిచిన సర్పంచులకు ఒక్కొక్కరికి 25 నుంచి 30 ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటిం చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాలను బాగు చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, సాముల శివారెడ్డి, ఈడుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ చక్కెర వీరారెడ్డి, గూడెపు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు




## దళిత మహిళపై అత్యాచారయత్నం కేసు నమోదు

**అశ్వాపురం,ప్రభాతవార్త డిసెంబర్ 20**

అశ్వాపురం ఎస్సీ కాలనీకి చెందిన మహిళపై ఈ నెల 16 న తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఒక వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడినాడని బాధిత మహిళ ఫిర్యాదు చేయగా అతనిపై అత్యాచారయత్నం మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అశ్వాపురం సి ఐ గూడా అశోక్ రెడ్డి తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి డ్రైవర్ కు గాయాలు





**కారేపల్లి: డిసెంబర్ 20 ప్రభాతవార్త**

సింగరేణి మండలం గిద్దెవారిగూడెం కు చెందిన రైతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గిద్దెవారి గూడెం రైతు కడారి ఉపేందర్ (54) శుక్రవారం వరంగల్ వెళ్లి,తన పత్తిని అమ్ముకొని, బొలెరో వాహనంలో రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. మహబూబాబాద్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి ట్రాలీ ఢీకొట్టడంతో డ్రైవర్ ప్రక్కనే కూర్చున్న కడారి ఉపేందర్కు ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ కు గాయాలు కావడంతో రోడ్డుపై ఉన్న ప్రయాణికులు వెంటనే అతడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు వివాహితులైన కూతుర్లు ఉన్నారు. ఉపేందర్ గతంలో గ్రామ ఉపసర్పంచిగా పనిచేశారు. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఉపేందర్ మరణవార్త తెలియగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఉపేందర్ పార్థివ దేహం పై కాంగ్రెస్ జెండాను కప్పి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉపేందర్ కుటుంబానికి తాను, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఈనెల 26, 27, 28 తేదీల్లో రాష్ట్రస్థాయి మోడరన్ కబడ్డీ పోటీలు





**కామేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 26,27,28 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడరన్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా మోడర న్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అరెం రవి, ఈసం రంగారావు, ఏ.కృష్ణ శనివారం తెలిపారు. సీనియర్ పురుషుల మోడరన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 33 జిల్లాల నుండి పురుషుల జట్లు పాల్గొంటాయని, ఖమ్మం జిల్లా జట్టు ఎంపికలు ఈనెల 22 న నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఎంపికలు కామేపల్లి జూనియర్ కళాశాల మైదానం లో జరుగుతాయని వారు వెల్లడించారు. క్రీడాకారులు, క్రీడా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావాలని నిర్వాహకులు రవి, రంగారావు లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి. శ్రీకాంత్, ఎంపీడీవో జి. రవీందర్, జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. విద్యాసాగర్ ను కలిసి వారు ఆహ్వానించారు. పోటీల విజయవంతం కోరుతూ ప్రచార కార్యక్రమా న్ని నిర్వహించారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... బాధ్యతతో నిర్వహించాలి

- డి.సి.హెచ్.ఎస్. డా.జి.రవిబాబు

- 40 మంది జిఎన్ఎం కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగావకాశాలు

- డా.ఎస్.ఎల్.కాంతారావు





**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో థ్యాంక్స్ గివింగ్ మరియు ఫేర్వెల్ కార్యక్రమాన్ని జిఎన్ఎం నర్సింగ్ విద్యార్థినులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.జి. రవిబాబు, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.జి.రవిబాబు మాట్లాడుతూ... నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ... జిఎన్ఎం పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు ప్రఖ్యాతి చెందిన భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్, వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్లో క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థినులు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకుని, విదేశాల్లో సైతం ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఎంపికకు తోడ్పడిన అధ్యాపకులను అభినందించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దాలని వైద్యాధికారులను విన్నవించగా... వైద్య అధికారులు సానుకూలంగా స్పందించారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి, భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్,వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ మేనేజ్మెంట్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.బి. సుబ్బరాజు, డా.యం.వి.కోటిరెడ్డి, ఎస్.ఎన్.వి.రామారావు, డా.ఆర్, చైతన్య, డా. పి.రాజశేఖర్, డా.జి.వి.వి. సుదర్శన్రావు, డా.వి. జయ భారతి, డా.వై. రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలు చేస్తే హీరోలా చేయాలి.. ప్రజల్లో గుర్తింపు పొందాలి..

- పార్టీ వ్యతిరేకులపై కఠిన చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** పార్టీలో ఉంటూనే పార్టీకి వెన్నుపోటు పొడిచే





వారిని ఇకపై ఉపేక్షి ంచేది లేదని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. రాజకీయాలు చేస్తే హీరోలా చేయాలి ప్రజల్లో గుర్తించే ప్రజా నాయకుడిగా ఎదగాలన్నదే అసలైన లక్షణమని ఆయన వ్యాఖ్యానించారు.

## - స్వయంకృతాపరాధమే ఓటమికి కారణం

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పుష్కరవనం వద్ద పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం నూతనకు సర్పంచుల ,ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ, అంతర్గత వైఖరుల కారణంగా స్వయంకృతాపరాధంతో రెండు మూడు పంచాయతీలు ఓడగొట్టుకున్నామని అన్నారు. మండలంలోని 18 పంచాయతీల్లో కనీసం 16 గెలవాల్సి ఉండగా, కేవలం 5 పంచాయతీలు ఏకగ్రీవంగా, 8 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించగలిగామని ఆవేదన వ్యక్తం చేశారు.

## - మూడు రంగుల కండువ వేసుకుని ఏం చేస్తున్నారు..?

పార్టీలోనే ఉండి, మూడు రంగుల కండువ వేసుకుని ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలిపే వారి ధోరణి అర్థం కావడం లేదని ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు:"ఎందుకు ఇలా చేస్తున్నారు..? ఏమి సాధించాలనుకుంటున్నారు..? అది వారి అంతరాత్మకే తెలియాలి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని, ఫోన్ కాల్స్, దరఖాస్తులు, ఇంటెలిజెన్స్ రిపోర్టుల ద్వారా అన్ని వివరాలు సేకరించానని వెల్లడించారు.

## - వెన్నుపోటుదారులపై కఠిన చర్యలు ఖాయం

పార్టీలో ఉంటూనే వేరే పార్టీల నాయకులతో కలసి పార్టీని దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి వ్యవహారాలను సహించేది లేదని స్పష్టం చేశారు.


## - మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలి

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ కనీస మౌలిక వసతులైన విద్యుత్ వారిశుధ్యం మంచినీటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రజల అవసరాలను తీర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్,నూతనంగా ఎన్నికైన సర్పంచులు శివరాం కిషోర్ నాయక్,మందా నాగరాజు, తాటి లక్ష్మి ్మ, బొర్రా సుభద్ర, శర్ప నాగమణి, బొల్లి నిరోష, వర్స మంగమ్మ, పూనెం సురేందర్, తాటి వాణి భానోతపద్మ, బాదం వెంకటేశ్వర రెడ్డి, బానోత్ నరసింహ,మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, భజన ప్రసాద్, చల్ల వెంకటనారాయణ, చిప్ప రాజు, కాటం వెంకటరామిరెడ్డి ,ఎడమ కంటి పిచ్చిరెడ్డి, పాష, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరీష్ యాదవ్, ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి,పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సుగుణ, మాజీ సర్పంచ్ లు తాటి వీరాంజనేయులు, శర్ప వెంకటేశ్వర్లు,సిపిఐ నాయకులు ముచ్చా వెంకటేశ్వరరావు, పాండవుల బిక్షం, సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

**సారపాక, డిసెంబర్ 20, ప్రభాత వార్త:**

పినపాక నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై సారపాక ఐటిసిపిఎస్ గెస్ట్ హౌస్ లో శనివారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో పీఆర్ ఈఈ సత్యనారాయణ, ఏఈ చారీ,ఐటీడీఏ ఈఈ మదుకర్, ఏఈ ప్రసాద్ లు పాల్గొన్నారు.




# మత్స్య వతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో స్వామివారు శనివారం మత్స్యవతారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. మత్యావతారంలో ఉన్న స్వామివారిని దర్శించుకున్నేందుకు భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు కిరణ్ కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలి

- విద్యార్థులకు సామాగ్రి వితరణ



**చర్ల ప్రభాతవార్త :** విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాల కు పంపిస్తే క్రమ శిక్షణ చదువు సంస్కారం వస్తుంది అని పాఠశాల ప్రదానోపాధ్యాయులు రవికుమార్ తెలిపారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... విద్యార్థులకు బలమైన ఆహారం పెట్టాలని చెప్పారు . కోడిరెక్కల కోటేశ్వరరావు దాతృత్వాన్ని చాటుకొని విద్యార్థులకు టై లు, బెల్టులు, బడ్జెస్, ఐడి కార్డ్స్ రూ.10 వేల వెచ్చించి విద్యార్థుల కు సమకూర్చారు.వారి దాతృత్వాన్ని తల్లిదండ్రులు మెచ్చుకొన్నారు. ఈ విధం గా దాతలు ముందుకు వచ్చి పాఠశాల అవసరాలు తీర్చాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు ఆకాంక్షి ంచారు .

# అండర్ 14 వాలీబాల్కు ఎంపికైన మర్రికుంట యువకుడు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** అండర్ 14 వాలీబాల్ పోటీలకు



బూర్గంపాడు మండలంలోని మర్రికుంట గ్రామానికి చెందిన యువకుడు బొర్రా లోకేష్ ఎంపికయ్యాడు. 69వ తెలంగాణ ఎస్ఎఫయూ 4 రాష్ట్ర ఛాంపియన్షిప్ 26 నవంబర్ 2025 నుండి 28 నవంబర్ వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగింది. ఈ రాష్ట్ర ఛాంపియన్షిప్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా సంయుక్త జట్టు బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఈ జట్టులో బొర్రా లోకేష్ 7వ తరగతి ఎంపికయ్యారు. కఠిన సాధన, క్రమశిక్షణతో ఆటలో రాణిస్తూ ఎంపికైన యువకుడిని గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు. ఈ విజయం మర్రికుంట గ్రామంలోని యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఐ టి సి హెచ్ ఆర్ జి ఎం శ్యామ్ కిరణ్ నాయనమ్మకు ప్రముఖుల ఘన నివాళి



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక ఐటిసి హెచ్ఆర్ జిఎం శ్యామ్ కిరణ్ నాయనమ్మ మంగతాయారు శనివారం మృతి చెందారు. శ్యామ్ కిరణ్ స్వగ్రాహానికి వెళ్లి పలువురు ప్రము ఖులు మంగతాయారు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఏసీఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఐటీసీ ఐఎన్టీయూసీ నాయకులు మార వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, స్థానిక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, ఐటిసి గుత్తేదారులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు మాధవి లత, తదితరులు నివాళులు అర్పించారు.

# నియోజకవర్గంలో ఒంటరిగా పోటీ చేసి 41 స్థానాల్లో గెలిచాం...

**- అధికార పార్టీ బెదిరింపులకు లొంగలేదు..**

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**సత్తుపల్లి డిసెంబర్20 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకోకుండా పోటి చేసి అధికార పార్టీబెదిరింపులకు లొంగకుండా 41 గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ నెంబర్ ల ఎన్నికల్లో గెలుపొందిన సత్తుపల్లి ఏంసూరు మండలాలకు చెందిన సర్పంచులు వార్డ్ నెంబర్ ల కు సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శనివారం సండ్ర వెంకట వీరయ్య ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరితో పొత్తు లేకుండాతమ పార్టీ తరఫున 85 గ్రామపంచాయతీల్లో పోటీ చేస్తే 41 గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడం జరిగిందని, గత కెసిఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు ప్రజలు గుర్తించి మా అభ్యర్థులను గెలిపించారని ఆయన అన్నారు. మెజార్టీ ఓట్లు తోగెలిచిన గ్రామపంచాయతీలుయినా బుగ్గపాడు బొడ్డు రోజా లక్ష్మి శివ, కిష్టాపురం భాను ప్రకాష్, రేగళ్లపాడు, సిద్ధారం, తదితర పంచాయతీలలోఎక్కువ మెజార్టీ ఓట్లతో ప్రజలు గెలిపించారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు సైతం అసెంబ్లీ ఎన్నికలు మరిపించేలాగా అధికార పార్టీకి చెందినవారు బెదిరింపులకు పాల్పడి ప్రచారాలు చేసినప్పటికీ మా పార్టీ నాయకులు ఎక్కడ బెదరకుండా నిలబడి ప్రజల తీర్పు పొందారని సండ్రన్నారు. ఎక్కువ మేజర్ పంచాయతీలు మాపార్టీ కైవసం చేసుకుందని, అతి స్వల్ప ఓట్లతో 15 గ్రామ పంచాయతీలు చేజారి పోయాయని, ఈ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తుపల్లి కల్లూరు లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, మాజీ జడ్పిటిసి కూసంపుడి రామారావు ,మాజీఎంపీపీలు దొడ్డ శంకర్రావు, పివెంకటేశ్వరరావు, వల్లభనేని పవన్, ఎస్కె రఫీ , మల్లూరిఅంకరాజు, తుమ్మూరు దామోదర్ రెడ్డి, కాల్నేని వెంకటేశ్వరరావు తదితరులతోపాటు నూతన సర్పంచులు బొడ్డురోజా లక్ష్మీ శివ, తాటిచర్ల భాను . వంశీ, తదితర సర్పంచులు హాజరైన వారిలో ఉన్నారు.

# పంచాయతీ పోరులో ఎవరి బలమెంత..!?

**- గెలిచిన అభ్యర్థులు పల్లెలో సంబరాలు**

**- పోలైన ఓట్లపై లెక్కలేసుకుంటున్న నేతలు**

**- రెండు చోట్ల ఒక్క ఓటు తేడాతోనే విజయం**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 20:** గ్రామపంచాయతీల ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల నాటి నుంచి పోలింగ్ తర్వాత ఫలితాలు వచ్చేవరకు పల్లెల్లో రాజకీయ సందడి హాల్ చల్ చేసింది. ఆయా పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రింబవళ్లు శ్రమించారు. పంచాయతీపై ఆదిపత్యం కోసం జరిగిన పోరులో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు లక్షల రూపాయల ఖర్చు చేశారు. చిన్న పంచాయతీలో సైతం 10 లక్షల వరకు పంపకాలు చేశారు. పెద్ద పంచాయతీల్లో కొంత మంది అభ్యర్థులు 20 లక్షల వరకు పోటా పోటీగా ఖర్చు చేయాల్సి వచ్చింది. డబ్బుతో పాటు మద్యం పల్లెల్లో ఏరులై పారింది. వారం, పది రోజులపాటు గ్రూపులు గ్రూపులుగా ఇచ్చిన విందులు పసందుగా సాగాయి. చివరకు చాలా గ్రామాల్లో ప్రతి ఇంటికి మాంసం కూడా పంపిణీ చేశారు. ఈసారి గ్రామాల్లో ఎన్నికలు పండగ వాతావరణాన్ని తలపించాయి. కానీ ఫలితాలు వచ్చిన తర్వాత ఓడిన, గెలిచిన అభ్యర్థులు ఇద్దరు ఎన్నికలకు అయిన ఖర్చును లెక్కలేసుకుంటున్నారు. మరోవైపు పంచాయతీల్లో అభ్యర్థులకు పోలైన ఓట్ల తేడాను నేతలు పరిశీలన చేసుకుంటున్నారు. రాబోయే ప్రాదేశిక ఎన్నికల కోసం ఎవరి బలం ఎంత అనే విషయంపై ముందుగానే సమాలోచనలు చేస్తున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీల గాను ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోగా రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 21 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను పోస్టల్ బ్యాలెట్ తో కలుపుకొని ఇలా ఉన్నాయి. గాంధీనగర్ గ్రామపంచాయతీలో మొత్తం 509 ఓట్లు ఉండగా 481 ఓట్లు పోలయ్యాయి. వీటిలో ఇస్లావత్ రమేష్ 1, ధారావత్ దేవిక 234, బానోతు మంగులాల్ 238, సూరారం గ్రామపంచాయతీలో 963 ఓట్లకు గాను 920 పోలయ్యాయి. వీటిలో కొర్రా శివ 7, చింత జగన్నాథం 461, బానోతు హరిలాల్ 439, సాయిరాంతండా గ్రామపంచాయతీలో 348 ఓట్లు ఉండగా 325 పోలయ్యాయి. వీటిలో ధరావత్ రోజా 158, బానోతు సుమలత 162, నల్లబండబోడు గ్రామపంచాయతీలో 144 ఓట్లకు గాను 139 పోలయ్యాయి. వీటిలో గడిగ సింధు 70, బచ్చల ఝాన్సీ రాణి 69, వెంగన్నపాలెం గ్రామపంచాయతీలో 1816 ఓట్లకు గాను 1512 పోలయ్యాయి. వీటిలో ఆంగోతు రామారావు 750, భూక్య చందా 12, యదల్లపల్లి శశికళ 717 ఓట్లు వచ్చాయి. చింతలతండ గ్రామపంచాయతీలో 219 ఓట్లకు గాను 204 పోలయ్యాయి. వీటిలో గుగులోతు హచ్చి 64, ధర్మసోత్తు పద్మ 140 ఓట్లు సాధించారు. గుండ్లరేవు గ్రామపంచాయతీలో 934 ఓట్లకు గాను 872 పోలయ్యాయి. వీటిలో భూక్య చంద్రబాబు 480, బానోతు జగన్నాథం 380 ఓట్లు వచ్చాయి. అన్నారుపాడు గ్రామపంచాయతీలో 896 ఓట్లకు గాను 783 పోలయ్యాయి. వీటిలో భూక్య ప్రసాద్ 499, బాధావత్ మురళీమోహన్ 3, బాదావత్ రాగ్య 13, బాదావత్ శాంతి 249, భూక్య మోహన్లాల్ 7 ఓట్లు సాధించారు. బోజ్యాతండా గ్రామపంచాయతీలో 760 ఓట్లకు గాను 670 పోలయ్యాయి. వీటిలో ధారావత్ కైక 234, మాలోతు స్వరూప 4, లావుడియా ద్వాలి 421 పోలయ్యాయి. కొత్తూరు గ్రామపంచాయతీలో 893 ఓట్లకు గాను 755 పోలయ్యాయి. వీటిలో అక్కుల రాములు 332, అక్కుల నరసింహారావు 356, బొబ్బిరెడ్డి వంశీ 45 ఓట్లు వచ్చాయి. గురువాగుతండా గ్రామపంచాయతీలో 391 ఓట్లకు గాను 370 పోలయ్యాయి. వీటిలో బానోతు లక్ష్మి 158, భూక్య లక్ష్మి 207, బోడ తార 1 ఓట్లు, అనంతారం గ్రామపంచాయతీలో 568 ఓట్లకు గాను 534 పోలయ్యాయి. వీటిలో ఈసం స్రవంతి 262, కొర్సా రమేష్ 263, గుండెపుడి గ్రామపంచాయతీలో 1443 ఓట్లకు గాను 1262 పోలయ్యాయి. వీటిలో భూక్య అరుణ 751, బానోతు వసంత 488, కరివారిగూడెం గ్రామపంచాయతీలో 1113 ఓట్లకు గాను 993 పోలయ్యాయి. వీటిలో ఆంగోత్ ధనమ్మ 487, బోడ దుర్గ 499, బేతాళపాడు గ్రామపంచాయతీలో 2340 ఓట్లకు గాను 2105 పోలయ్యాయి. వీటిలో గుగులోతు ప్రియాంక 386, గుగులోతు లక్ష్మి 635, గుగులోత్ సునీత 1002, నునావత్ అరుణ 9, మాలోతు నీలి 21, పాపకొల్లు గ్రామపంచాయతీలో 3025 ఓట్లకు గాను 2578 పోలయ్యాయి. వీటిలో అజ్మీరా రాంబాబు 1149, బాదావత్ రాంబాబు 1329, భూక్య సుజాత 13, బానోతు స్వాతి 42, మాచినేని పేట గ్రామపంచాయతీలో 908 ఓట్లకు గాను 862 పోలయ్యాయి. వీటిలో బానోతు కృష్ణ 448, వాంకుడోత్ సురేష్ 5, సపావత్ వినయ్ కుమారి 402, కాకర్ల గ్రామపంచాయతీలో 2356 ఓట్లకు గాను 2047 పోలయ్యాయి. వీటిలో పూనెం అరుణకుమారి 16, బానోతు గుమ్మ 706, బానోతు బద్రి 241, బానోతు బుల్లి 1023, పడమట నర్సాపురం గ్రామపంచాయతీలో 2050 ఓట్లకు గాను 1773 పోలయ్యాయి. వీటిలో బానోతు జయ 785, సంఘం లక్ష్మి కుమారి 950, కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో 1365 ఓట్లకు గాను 1190 పోలయ్యాయి. వీటిలో బానోతు జ్యోతి 20, బానోతు మోతి 269, బానోతు వినోద 356, భూక్య జ్యోతి 529, మాచినేనిపేట తండా గ్రామపంచాయతీలో 1420 ఓట్లకు గాను 1294 పోలయ్యాయి. వీటిలో బానోతు రాంబాబు 9, లకావత్ రెడ్డి 622, లకావత్ జానకి 433, లకావత్ రమేష్ 214 ఓట్లు సాధించారు. ఇదిలా ఉండగా సాయిరాంతండా గ్రామపంచాయతీలో 4, నల్లబండబోడు గ్రామపంచాయతీలో 1, అనంతారం గ్రామపంచాయతీలో కేవలం1 ఓటు తేడాతోనే అభ్యర్థులు విజయం సాధించటం గమనార్హం. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లు, అభ్యర్థుల గెలుపు ఓటములపై గ్రామాల్లో నాయకులు సమీక్షలు చేస్తున్నారు. అభ్యర్థుల విజయం కోసం ఒకరికొకరు పోటీపడి ప్రధాన అభ్యర్థులు ఖర్చుకు కూడా వెనకాడ లేదు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల కోసం పంచాయతీ ఎన్నికల్లో వెల్లడైన బలాబలాలను అంచనా వేసుకోవటం చర్చనీయంశంగా మారుతుంది.

# సింగరేణి సంస్థ నిర్వీర్యంకు కుట్ర

**- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం**

**- మణుగూరు పీకే ఓసి 2 ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( బి ఎం ఎస్ )అనుబంధ ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**

ప్రభుత్వ రంగ సంస్థ గా 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి మనుగడ ప్రమాదంకరంగా మార్చేందుకు, సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతుందని బిఎంఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్ అన్నారు. అయన శనివారం మణుగూరు ఏరియా పీ వీ కాలనీలోని బిఎం ఎస్ కార్యాలయం నందు మణుగూరు ఏరియా బీ ఎం ఎస్ ఉపాధ్యక్షుడు బి.కిషన్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. జన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసీ 2 డీప్ ఎక్స్ టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి-2 డీప్ సైడ్ (ఎక్స్ టె న్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో సింగరేణిని పక్కన పెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. గతంలో తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను జన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి వేలకోట్లు రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిన విషయం కార్మికులకు తెలిసిందేనని అన్నారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరు ఏరియా పీకే ఓసి 2 డీప్ సైడ్ ఎక్స్ టెన్షన్ కోల్ బ్లాక్ పై కూడా అమలు చేయాలనే ప్రయత్నించేస్తుందని అన్నారు. మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్లో సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. అదే సమయంలో, ఎఐటియుసి గుర్తింపు సంఘం, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం, సీఎంవోఏఐ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కూడా వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పిన విషయాన్ని పేర్కొన్నారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఎఐటియుసి, ఐఎన్టీయూసీ సంఘాలు ఇప్పుడు ఐక్య పోరాటాలు అంటూ కొత్త డ్రామాలకు తెర లేపటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, సింగరేణికి న్యాయం చేయడంలో ప్రభుత్వ పూర్తి గా వైఫల్యం చెందారని ఆరోపించారు. సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఎంఎస్ సహించదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ టీ ఎస్ పవన్ కుమార్, పి నరేష్, రాంబాబు, శివ కుమార్, పుల్లారావు, తిరుపతయ్య, మహేష్, రంజిత్, సత్యనారాయణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు బట్టలు పంపిణీ



**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మంగళ బోడు గ్రామంలో ఉన్న వలస గొత్తి కోయలకు శనివారం జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు అలాగే బట్టలను 30 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ పాస్టర్ కుంజా రామకృష్ణ (జడ్సన్) మాట్లాడుతూ... నిరుపేదలైన ఆదివాసి గిరిజనులు విపరీతమైన చలి ఉండడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి బాధను గ్రహించి జయ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, బట్టలు, పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే పిల్లల భవిష్యత్తు కొరకు పిల్లలను మంచిగా చదివించి వారికి కావలసిన పౌష్టికాహారము కూడా అందించాలని కోరడం జరిగిందన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ కుంజా రామకృష్ణ (జడ్సన్), కృష్ణవేణి, జేసన్ పాల్, వారి బృందం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్న "కుష్టు" సర్వే

**- పరిశీలించిన డిఎమ్ అండ్ హెచ్ఓ**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**




వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది లోని ఇందిరా నగర్ ఉపఆరోగ్య కేంద్రం వికలాంగుల కాలనీ నందు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం నందు జరుగుతున్న సర్వే ను పరిశీలించారు. నేటి వరకు జిల్లాలో 1, 407మంది ఆశాలు పాల్గొనగా, 89,545 ఇండ్లను సందర్శించి 3,11,165 మందిని పరీక్షి ంచి 733మంది అనుమానితులను గుర్తించారు. వారిలో 254మందిని పరీక్షలు చేయగా కుష్టు వ్యాధి లేదని తెలియజేసారు. తరువాత కొత్తగూడెం ధర్మల్ కేంద్రం పాల్వంచ నందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జ గారి ఆధ్వర్యంలో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేసుస్కిటేషన్) చేసే విధానం పై అవగాహనా కల్పించారు. సరైన శిక్షణ ఉంటే మరింత మంచిది అని అవగాహన కల్పించారు. ఫుడ్ సేఫ్టీ ధ్రువీకరణ పత్రాలు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డాక్టర్ బానోత్ ప్రసాద్ , డాక్టర్ మధువరుణ్, డిపిఎంఓ మోహన్, కేటీపీఎస్ రక్షణ దళం, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

జాతీయ స్థాయికి సెలెక్ట్ అయిన ఉమ్మడి జిల్లా బాక్సింగ్ క్రీడాకారులుఈ నెల 18, 20 తేదీలలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన 69వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపి రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజేత క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అదేవిధంగా ఈ నెల 25 నుంచి జనవరి 1 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన ఆర్. గణేష్, మణికంఠ, వి. సాయికిరణ్లను కలెక్టర్ గారు ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబర్చాలని ఆకాంక్షి ంచారు. అలాగే జాతీయ పోటీలకు సిద్ధం కావడానికి అవసరమైన ప్రాక్టీస్ మెటీరియల్ను కూడా అందజేస్తామని



ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పందమరెడ్డి, జిల్లా ఎస్జిఎఫ్ అసోసియేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, తిరుమల రావు, బాక్సింగ్ కోచ్ శ్రీనివాస్, మాటపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో సందడి చేసిన క్రిస్మస్ క్యారెల్స్..

**కొత్తగూడెం టౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త:**

శాంతికి.. కరుణకు ప్రతీకగా నిలిచే క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ముందస్తుగా నిర్వహించే క్రిస్మస్ క్యారెల్స్ తో కొత్తగూడెంలో శనివారం సందడి నెలకొంది. క్రైస్తవుల నివాసాలకు ఇంటింటా కలియతిరుగుతూ శాంతన్ క్లాక్ వేషధారణలో క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలుపుతూ, 2026 నూతన సంవత్సర క్యాలెండర్ అందజేస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. డ్రమ్స్ వాయిస్తూ.. పాటలు పాడుతూ.. నృత్యాలు చేస్తూ ఏసుప్రభు జన్మదిన సందర్భంగా ముందస్తు వేడుకలను స్థానిక చర్చ్ పాస్టర్లు, సభ్యులు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ కుటుంబాలకు పాస్టర్లు దీవెన ఆశీర్వాదాలు అందజేసి ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలోనే ప్రతి ఒక్కరు జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్



ఆండ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అబిజిత్,పాస్టర్లు సుందర్ రాజు, ఏసేపు, కమిటీ సభ్యులు జాన్ రత్నం,సన్నీ సంతోష్,సుజయ్, సభ్యులుబన్నీ విజయ్,గుణ సురేష్, సుధీర్,ప్రశాంత్,మనోజ్,శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.


## సిపిఐలో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి

**- కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐ లో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామపంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు



లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ కుటుంబం లోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నారు. మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర్ణచంద్రరావు, గుండాల నాగరాజు. మన్యం వెంకన్న అజ్మీర రాములు నాయక్, అజ్మీర శ్రీనివాస నాయక్ బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్ష్మతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర కృష్ణ, తేజవత్ రమేష్. లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## కూలీల పొట్ట కొట్టడం సరి కాదు..

**కొత్తగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్పిడి నిర్ణయంను వెనక్కుతీసుకోవాలని గాంధీపథం రాష్ట్ర కన్వీనర్ బూసిరెడ్డి శంకర్రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్చాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. బీజేపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడుతున్నాయని తెలిపారు. నెహ్రు, గాంధీ పేర్లను సమూలంగా తొలగించేందుకు ఎన్ డిఏ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్పిడిని నిరసిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గానూ గాంధీపథం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి. ఎన్డిఏను గద్దె దింపే వరకు ఉద్యమిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 50 వేలకు పైగా ఉన్న గాంధీపథం క్యాడర్తో మొదట ఖమ్మం, భద్రాద్రి జిల్లాలలో నిరసన కార్యక్రమాలు మొదలుపెట్టి, అన్నీ జిల్లాలో నిర్వహిస్తామన్నారు. వీటితో పాటుగా సీఎం రేవంత్రెడ్డి సంక్షేమ పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజలకు కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గాంధీపథం జిల్లా కన్వీనర్ చింతలచెర్వు గెరోము, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఇసుక ర్యాంపును ప్రారంభించిన తహశీల్దార్**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఇసుక ఇంటివద్దకు సరఫరా చేయుటకు ప్రతిష్టాత్మకముగా మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇట్టి యాప్ నందు బుకింగ్ చేయుట ద్వారా ప్రజలకు ఇసుక వారి ఇంటి వద్దకే వస్తుంది. ఈరోజు దంతెలబోర ఎస్సీ కాలనీ గ్రామపంచాయితీ పరిదిలో ఇసుకర్యాంపు ను తహశీల్దార్ దారా ప్రసాద్ ప్రారంబించి మండల ప్రజలు సద్వినియోగము చేసుకోవాలని తెలిపినారు. అదేవిదముగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

## క్రీడా సామాగ్రి కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ 202526 ఆర్థిక సంవత్సరమునకు గాను మేర యువ భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ చేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాల యువజన సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మేర యువ భారత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మై భారత్ వెబ్ సైట్ లో రిజిస్టర్ అయిన ఉమ్మడి జిల్లాలు అనగా ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని యువజన సంఘాలు మేర యువ భారత్ కేంద్రంలో అనుసందనమైన యువజన సంఘాలు ,మహిళ మండలిల నుండి దరఖాస్తు ఈ నెల 31వ తేదీ లోగా మేర యువ భారత్ కేంద్ర లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. క్రీడా సామాగ్రికి దరఖాస్తుతో యువజన సంగం మై భారత్ వెబ్సైట్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ తో పాటుగా వారి యొక్క బైలాస్ కాపీని కూడా జత చేయాలి, అదే మాదిరిగా గత కాలంలో వారు చేసినటువంటి కార్యక్రమాల పత్రికా ప్రకటనలు, ఫోటోలు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలకు, మహిళ మండలిలకు క్రీడా సామాగ్రి ఇవ్వనునట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు మేర యువ భారత్ కేంద్రం కార్యాలయంలో లేదా 8790601617, 90004 32563 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## బాక్సింగ్లో జాతీయ స్థాయికి ఎంపిక...

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీదేవిపల్లిలో ఉన్న త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆర్. గణేష్ బాక్సింగ్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. హన్మకొండ జె.ఎన్.ఎస్. బాక్సింగ్ హాల్ వేదికగా "స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్" ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్.గణేష్ మధ్యప్రదేశ్లోని నోయిడా వేదికగా 24122025న నిర్వహించబోవు జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడా స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# జనన, మరణ ధ్రువపత్రాల జారీలో కొనసాగుతున్న జాప్యం

- రెండు నెలలుగా మొరాయిస్తున్న యూబీడీ పోర్టల్
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు
- ప్రత్యక్షంగా తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- త్వరలోనే పరిష్కరిస్తామంటున్న నిర్వహణ పోర్టల్ సంస్థ



సమస్యను కమిషనర్ను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం (ఫైల్ ఫోటో)

**జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం రోజు వారి వస్తున్న దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పేరుకు పోతున్నాయి... ఈ కార్యకలాపాలను యు బి డి పోర్టల్ ను నిర్వహిస్తున్న నేషనల్ ఇన్ఫోర్మాటిక్ సెంటర్ సంస్థ సాంకేతిక సమస్యలు పరిష్కరించడంలో నిరక్ష్య్లం వహిస్తుంది.... దీంతో రెండు నెలలుగా తరచూ ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలతో సర్టిఫికెట్లు జారీ ప్రక్రియ నిలిచిపోయింది... స్వయంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు దరఖాస్తు చేసుకున్న మహిళ పది రోజులుగా తిరుగుతున్న తనకు సర్టిఫికెట్ ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు చేయడం తెలిసిందే... దీనిపై అధికారులను వివరణ కోరిన ఆయన ఉన్నతాధికారులకు ఈ విషయమై తెలియజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది... అయినప్పటికీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా చేసిన ఫిర్యాదులకు పరిష్కరిస్తాం అంటూ నిర్వహణ సంస్థ ఇస్తున్న సమాధానం దరఖాస్తుదారులకు సత్వర ఊరట నిచ్చేదిగా లేకపోవడం గమనార్హం..**

మధిర డిసెంబర్ 20 ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా నగరపాలక సంస్థలు మున్సిపాలిటీల లో జనన, మరణ ధ్రువపత్రాల జారీ ప్రక్రియకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.పుట్టిన పిల్లలకు టీకా వేయించాలన్నా జనన ధ్రువీకరణ పత్రం, కుటుంబంలో ఎవరైనా మరణించినా వారికి సంబంధించి బీమా సహా ఇతర ప్రయోజనాలు పొందాలన్నా మరణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. ఒకప్పుడు వీటి కోసం దరఖాస్తు చేసి, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రజలకు సౌకర్యవంతమైసేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్లైన్ జారీ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. దరఖాస్తు దారులు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే. సంబంధిత పట్టణ స్థానిక సంస్థల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి పత్రాలు జారీ చేస్తారు. వాటిని మీసేవా కేంద్రాల ద్వారానే డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ దరఖాస్తు పత్రాల జారీ ప్రక్రియ అంతా యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్ యూబీడీ పోర్టల్ ద్వారానే జరుగుతోంది. అయితే గడిచిన రెండు నెలలుగా తరచూ సర్వర్ మొరాయించడం పరిపాటిగా మారింది. దీంతో పాటు సహా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడం తో ధ్రువీకరణ పత్రాలు జారీ ప్రక్రియ వారాల తరబడి ఇచ్చే అవకాశాలు లేకపోవడంతో దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలతో పెండింగ్ దరఖాస్తుల సంఖ్య పెరిగిపోతోందని, లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వారికి సమాధానం చెప్పలేకపోతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## - దరఖాస్తులు పేరుకుపోతున్నాయి...

ప్రస్తుతం యూబీడీ పోర్టల్ఖ నిర్వహణ బాధ్యతలను నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్(ఎన్ఐసీ) చూస్తోంది.సాంకేతిక కారణాలతో దాదాపు రెండు నెలలుగా యూబీకి పోర్టల్ తరచూమొరాయిస్తోంది. దాంతో దరఖాస్తుదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి పొందాల్సిన ప్రతి సేవకూ జనన మరణ ధ్రువపత్రాలు అవసరమైంది. ఆధార్ కార్డు నిత్య జీవితంలో భాగమైంది. కొత్త ఆధార్ కార్డు పొందాలన్నా, ఉన్న కార్డులో తప్పులు సరిదిద్దుకోవాలన్నా, విద్యా సంస్థల్లో సీటు పొందాలన్నా జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అలానే మరణ ధ్రువీకరణ పత్రం లేకుండా సంబందిత కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రయోజనాలు అందే అవకాశం లేదు. దీంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం నిత్యం దరఖాస్తులు వస్తుంటాయి. పోర్టల్ లో సాంకేతిక సమస్యతో దరఖాస్తుల అప్లోడ్, డౌన్లోడ్లో జాప్యం జరుగుతుండటంతో దరఖాస్తులు వందల సంఖ్యలో పేరుకుపోతున్నాయని ఉద్యోగులు వాపోతున్నారు.

## - సమస్యను ఎన్ఐసీ దృష్టికి తీసుకెళ్లాం: కమిషనర్

పోర్టల్ లో సాంకేతిక సమస్యలపై ఎల్ఐసి ని సంస్థ దృష్టికి సమస్యను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా తీసుకువెళ్లడం జరిగిందని కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని సంస్థ ప్రతినిధులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులకు తెలిపినట్లు తెలిసిందన్నారు.

# అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర డిసెంబర్ 20 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మరో మారు పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెట్టి ప్రయోజనం పొందాలని చూసిందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ విమర్శించారు. శనివారం మధిర మండలం నిధానపురం గ్రామంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో లింగాల మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు రానివ్వకుండా చేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరించారని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెండు సంవత్సరాలు పూర్తి అయినాఇంకా అబద్ధాలు చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక పంచాయతీలు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో నాయకులు చిత్తారు నాగేశ్వరరావు అమరవాది కోటిరెడ్డి వెంపటినాగేశ్వర రావు పట్టణ నాయకులు అరిగె శ్రీనివాస రావు వంకాయలపాటి నాగేశ్వర రావు మేశపోగు.రాహేలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన భవిష్యత్తు మంచి చదువు, సరైన ప్రణాళికతో మాత్రమే సాధ్యం




**బోనకల్, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంచి చదువు, సరైన ప్రణాళికతో మాత్రమే విద్యార్థి జీవితంలో గొప్ప భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం కలుగుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కే ఉమాశంకర్ అన్నారు. బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రై సంస్థ ఆధ్వర్యంలో వారి యొక్క కెరీర్ గురించి కౌన్సిలింగ్ శేషన్న నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఉమాశంకర్ ముఖ్య అతిథులుగా వచ్చి వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి మాత్రమే వారి యొక్క భవిష్యత్తు నిర్మితమై ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గ్రూపు విద్యార్థులు జీవితంలో రాణించటానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని వీటిలో ప్రముఖంగా ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో అవకాశం ఉంటుందని, బైపిసి విద్యార్థులకు మెడికల్ ఫీల్డ్ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అదే విధంగా కామర్స్ విద్యార్థులకు అకౌంటెన్సీ రంగంలో ఆర్ట్స్ విద్యార్థు లకు వివిధ ప్రభుత్వ శాఖలలో కొలువు సాధించే విధంగా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అయితే ఈ అవకాశాల్లోంది పుచ్చుకోవాలంటే విద్యార్థులు వారికి ఉన్న టైమ్ ని సరైన దిశలో సరైన విధంగా ఉపయోగించుకొని ఒక ప్రాణాలకు ప్రకారం చదువుకుని ఆయా పరిస్థితులకు అనుగుణంగా సరైన కోర్సు ని ఎంపిక చేసుకున్నట్లయితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతు విద్యార్థులు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్ ను సరైన పంచి దిశలో ఉపయోగించుకున్నట్లయితే పిల్లలకు ఒక గైడ్ లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు , అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీ ్మకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, లైబ్రరీ యన్ మోహన్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు క్రై సంస్థ బాధ్యులు కె విజయ్ కుమార్, సురేష్, కార్తీక్, కరుణ, అరుణ నరసమ్మ, గురవమ్మ, రాణి లాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాల పోస్టర్ ఆవిష్కరణ

బోనకల్, ప్రభాతవార్త :



ఈనెల 28 ,29 తేదీలలో జనగామ పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాల పోస్టర్ను శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం విలువల విద్య అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహించటం అభినందనీయమని. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు మాట్లాడుతూ ఈ రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాలలో రాష్ట్ర మంత్రులు, రెవెన్యూ హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయసీతక్క, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ , పూర్వ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ , ఆర్టిఐ పూర్వ కమిషనర్ మాడభాసి శ్రీధర్ , పాల్గొనున్నట్లు తెలియజేశారు. ఈ విస్తృత కమిటీ సమావేశాలలో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు తీసుకోవలసినటువంటి చర్యలు మరియు ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు సంబంధించి చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు అత్యధిక మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కోశాధికారి పి.నరసింహారావు, మండల కార్యదర్శి చిట్యాల కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎన్ .నాగ మహేష్, గౌసుద్దీన్, ఎం. శ్రీనివాసరావు, బి. ప్రమీల, పిడి సత్యానందం, ఎం. జ్యోతి, షారున్ లిడియా, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దాలి



మధిర డిసెంబర్ 20 ప్రభాతవార్త:

బ్రాహ్మణపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలని శ్రీనిధి విద్యాసంస్థల అధ్యాపకులు సిబ్బంది ఆకాంక్షి ంచారు. గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన విద్యా సంస్థ అధినేత ఈది అనిల్ కుమార్ సతీమణి కనకతార ను శనివారం కళాశాల లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారాన్ని మరింత తీసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఉత్తమ సర్పంచ్ గా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన "గిరి"పుత్రుడు...

## - తండ్రికి చేదోడు వాదోడుగా నిలిచిన యువకుడు

## - టీజీపీఎస్సీలో మెరిసిన భూక్యా రవి





**చుంచుపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

తమ తండ్రి ఎంత కష్టపడి తమను చదివించారో కళ్లారా చుసిన వారు కచ్చితంగా సర్కార్ కొలువు సాధించాలని పట్టుదలతో వారు అనుకున్న లక్ష్యాలను ఛేదించారు. తన తండ్రికి చేదోడు వాదోడుగా నిలిచారు. తండ్రి కష్టాన్ని చూసి పెరిగిన ఆ బిడ్డలు, ఆయన పడ్డ శ్రమకు సార్థకత చేకూరుస్తున్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

చుంచుపల్లి మండలం ఎన్‌కే నగర్ భాధావత్ తండా గ్రామానికి చెందిన భూక్యా రవి, సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తు టీజీపీఎస్సీ ఫలితాల్లో సీనియర్ ఆడిటర్ ఉద్యోగాన్ని సాధించి తన సత్తా చాటారు. తండ్రి కష్టమే వారి విజయానికి పునాది అంటూ చెప్తున్నారు. రవి తండ్రి భూక్యా జగన్ తన పిల్లల చదువు కోసం ఎంతో కష్టపడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కూడా పిల్లల విద్య విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. తన పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన పడ్డ తపన నేడు ఫలించింది. దీనితో ఒకే ఇంట్లో ఇద్దరు ఉన్నతాధికారులు తయారయ్యారు. జగన్ ఇద్దరు కుమారులు ప్రస్తుతం ఉన్నత హోదాల్లో ఉండి తండ్రి పేరు నిలబెడుతున్నారు. పెద్ద కుమారుడు రవి ప్రస్తుతం సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2గా పని చేస్తూనే, పట్టుదలతో చదివి ఇప్పుడు టీజీపీఎస్సీ సీనియర్ ఆడిటర్‌గా ఎంపికయ్యారు. తమ్ముడు భరత్ కుమార్ ఇప్పటికే సింగరేణి సంస్థలో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియర్ ఆడిటర్‌గా విజయం సాధించినప్పటికీ, రవి అసలు లక్ష్యం సివిల్ సర్వీసెస్ కావడం తో అత్యున్నత పదవులను చేపట్టడమే ధ్యేయంగా ఆయన తన ప్రిపరేషన్‌ను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... తన విజయానికి తండ్రి జగన్, తల్లి చంద్రకళ, భార్య శ్రీ కవిత, తమ్ముడు భరత్ కుమార్, మరదలు సంధ్య కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు అందించిన ప్రోత్సాహమే కారణమని కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో విపత్తుల నిర్వహణకు... ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ను పటిష్టంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...

## - 22న బూర్గంపాడులో మాక్ డ్రిల్

**కొత్తగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందనతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు అప్రమత్తత అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 22వ తేదీన విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి విపత్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విపత్తుల సమయంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో ఈఓసి కీలక పాత్ర పోషిస్తుందని, ఇందులో జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, ఫైర్, పోలీస్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తదితర విభాగాలు సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈఓసి ద్వారా విపత్కర పరిస్థితుల్లో చేపట్టవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సామాగ్రి, వనరులు, పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని



అధికారులను ఆదేశించారు. విపత్తు పరిస్థితులను ముందుగానే అంచనా వేయగలిగితే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న అన్ని సమాచార, సాంకేతిక సాధనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వర్షపాతం వివరాలు, ప్రాజెక్టులు మరియు రిజర్వాయర్ల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల ప్రస్తుత పరిస్థితి వంటి అంశాలపై రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. అలాగే జిల్లా మ్యాప్‌తో పాటు అవసరమైన అన్ని మ్యాపులు సిద్ధంగా ఉంచాలని, వరదలు సంభవించినప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన చర్యలు, పునరావాస కేంద్రాల గుర్తింపు, పునరావాస కేంద్రాల్లో కల్పించవలసిన సదుపాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, మునిసిపల్ సేవలు తదితర విభాగాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్లు, హెల్ప్‌లైన్ వివరాలు ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. లైఫ్ జాకెట్లు, బోట్లు, ఇతర రక్షణ సామాగ్రి అందుబాటులో ఉంచాలని, పోలీస్ విభాగం నుంచి అవసరమైన సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. గోదావరి నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహించినప్పుడు తీసుకోవలసిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, దీనిని ఆచరణలో పరీక్షించేందుకు ఈ నెల 22న బూర్గంపాడులో మాక్ డ్రిల్ నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ సందర్భంగా విపత్తు నిర్వహణ ప్రణాళికల అమలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన వేగం, రక్షణ చర్యలు, సహాయక సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకొని వాస్తవ విపత్తుల సమయంలో మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని తెలిపారు. విపత్తుల నిర్వహణలో ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బందికి తగిన శిక్షణ అందించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మురళీ, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు పంచాయతీరాజ్ ఈ శ్రీనివాసరావు, ఆర్ టి ఓ వెంకటరమణ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నేడు అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు..

## - కేంద్రం తీరు మారకుంటే నిరసనలు ఉధృతం చేస్తాం

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న...

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి మండల కేంద్రాలలో నిరసనలు తెలియజేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పిలుపునిచ్చారు. ఎఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును రద్దు చేయటానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బిజెపి ప్రభుత్వం ఒక ఆందోళనకరమైన, ఉద్దేశపూర్వక చర్య తీసుకున్నదని అన్నారు. ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు, ఇది ఒక చారిత్రాత్మక హక్కుల ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి, భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును విలువను తొలగించటానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ అన్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ కాదు యావత్ భారత్ గ్రామీణ ప్రజలు ఖండిస్తున్నారు దీనికి నిరసనగా మండల కేంద్రాలలో మహాత్మా గాంధీ చిత్రపటాలతో కార్యక్రమాల్ని నిర్వహించవలెను కార్మిక గౌరవం సామాజిక న్యాయం పని హక్కుల పట్ల నిబద్ధతను పునరుద్ధరిస్తుందన్నారు. అన్ని స్థాయిలలో ఉన్న పార్టీ కార్యకర్తలు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పౌర సమాజం కార్మికులు, లబ్ధిదారులు సాధారణ ప్రజలు విస్తృత భాగస్వామ్యం అయ్యేటట్లు చూసుకోవాలని చెప్పారు.

# రేపు నిరుద్యోగులకు జాబ్ మేళా

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం సోమవారం జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక భారత్ హుండాయ్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం చుంచుపల్లి లో పనిచేసేందుకు 22 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి టూవీలర్ డ్రైవింగ్ తో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ గా నియామకం చేపట్టనున్నారని, నెలకు 18 వేల వేతనంతో పాటు ఇన్సెంటివ్స్ అందిస్తారని అన్నారు. భద్రాచలం లో 3, కొత్తగూడెంలో ఐదు, పాల్వంచలో రెండు, పోస్టులు చొప్పున భర్తీ చేయనున్నారని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు మరింత సమాచారం కోసం 7036902902 నంబర్కు సంబంధించిన కోరారు.

# రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది...

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. సమసమాజ స్థాపన, సమానత్వం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా,దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు.సమాన హక్కులు, మానవగౌరవం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని,వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు, ఆలోచనలకు,మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు. న్యాయవృత్తిలో నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం,న్యాయస్థానాల విధులు,చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన




అవసరం ఉందని,భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు.అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిర్భవిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత, న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత, రాజేందర్, సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్, సూరీరెడ్డి ఎం.రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులులక్కినేని సత్యనారాయణ ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్, దేవరాజ్ గౌడ్, లక్ష్మీ ్మదేవి, సైనీ నాగేందర్, అదనం కామర్ తదితరులు పాల్గొన్నారు.




## సృజనాత్మకతను ప్రతిబింబించిన స్మార్ట్ కిడ్జ్

**- యువనేత తుమ్మల యుగంధర్**

ఖమ్మం, విద్యా విభాగం డిసెంబర్ 20, ప్రభాతవార్త:





స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ సృజనాత్మకతను ప్రతిబింబించాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ ఇన్స్పైర్లో ఎగ్జిబిట్స్ అబ్బురపరిచాయి. అణువు నుంచి అంతరిక్షం దాకా బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు వారిలో దాగివున్న సృజనకు దర్పణం పట్టాయి. విజ్ఞాన శాస్త్రంలోని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం,ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్ ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర విభాగాలలో 200 కి పైగా సైన్స్ నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. తాము ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా వివరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ఇన్స్పైర్లో హైడ్రో ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎగ్జిబిట్ ను చింతనిప్పు అభయ్ కృష్ణ, కార్బన్ ప్యూరిఫికేషన్ ఎగ్జిబిట్ ను ఎం కార్తికేయ, ఇలా అనేకమంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. తొలుత స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్ ను యువ నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో అంత పెద్ద ఎత్తున సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులతో సైన్స్ ఇన్స్పైర్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో టిడిపి విజేతలకు ఘన సన్మానం

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 20(ప్రభాతవార్త):



రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన వారికి రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు సన్మానించారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ తరఫున నిలిచి గెలిచిన అభ్యర్థులను ఆహ్వానించి సన్మాన కార్యక్రమం ఖమ్మం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు హాజరై విజేతులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయమని రాష్ట్ర పార్టీ నిర్ణయించక పోయినప్పటికీ స్వతహాగా నిలబడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 సర్పంచులు అనేక వార్డు మెంబర్లు ఉప సర్పంచులు గెలుచుకొని ఘన విజయం సాధించిన టిడిపి నాయకులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కూడా పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని పార్టీ పూర్వ వైభవాన్ని చూడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయకులు కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, వనమా వాసు, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, చేకూరి శేఖర్ బాబు, మల్లెపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి జిల్లా, మండల, గ్రామ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసియున్నట్లు, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 22న అనగా రేపటి సోమవారం నుండి ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజలు తమ అర్జీలను సమర్పించి, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు సహకారం అందించాలి

**- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**






భద్రాచలం, ప్రభాతవార్త : మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కోరారు. శనివారం భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించే లక్ష్యంతో ఉదయం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు రాజుపేట కాలనీ, జగదీష్ కాలనీ లలో కాటన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వంద మంది పోలీస్ సిబ్బందితో సుమారు 300 ఇళ్లలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు.వివరాల సేకరించడంతో పాటు స్థానిక నివాసితులకు భద్రతపై అవగాహన కల్పించారు. నేరాలు నియంత్రించడానికి సంఘవిద్రోహసిక్తుల కదలికపై నిఘా ఉంచడానికి ఇటువంటి తనిఖీ అవసరమని ఏఎస్పీ తెలిపారు. ఈ తనిఖీలలో రాజుపేట కాలనీలోని ఇళ్లలో 84 లీటర్ల మద్యం, సరైన పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 66 ద్విచక్ర వాహనాలు 5 ఆటోలు మొత్తం 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.తమ వాహనాలను తిరిగి పొందటానికి యజమానులు సరైన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీలలో పట్టణ సీఐ ఎం. నాగరాజు,ఎస్ఐలు స్వప్న, సతీష్, శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐలు, సిఆర్పిఎఫ్ ప్రత్యేక బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపికైన గడ్డమీది లెనిన్ కుమార్

**- 3 ప్రభుత్వ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత**


ఖమ్మం, డిసెంబర్20, ప్రభాతవార్త :



ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు. గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికారిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

## సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం...

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:





కొత్తగూడెం నియోజకవర్గం మాజీ మంత్రి, కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈనెల 17న జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ సర్పంచ్అభ్యర్థి గట్టుమల్ల గ్రామపంచాయతీ నుండి గెలుపొందిన బట్టు కనకరాజు, ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎర్రబడి శ్రీను, గడ్డిగుట్ట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్గా ఎన్నుకోబడిన బట్టు స్వరూప లను బిఆర్ఎస్ పార్టీ లక్షీ మ్రదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ వార్డు మెంబర్ శ్రీకాంత్ నాయక్ , మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, బిఆర్ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం గోనె సురేష్, భానోత్ రవి ,లావుడియా ప్రసాద్, లావుడియా వెంకటేష్, బట్టు రవి, లావుడియా ప్రసాద్, గట్టు మల్ల వార్డ్ నెంబర్లు పడిగా నాగరాజు, చీమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాలతో సమయాన్ని వృధా చేయవద్దు

- సిఐ అశోక్ రెడ్డి
- సమయం చాలా విలువైనది
- నేటి బాలలే రేపటి పౌరులు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 20:**

విలాసాలతో సమయాన్ని వృధా చేయవద్దని సమయం ఎంతో విలువైనదని అది గడిచిపోతే తిరిగి రాదని,చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ముందుకు సాగాలని అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి అన్నారు.అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ . చదువుకునే దశలో విద్యార్థులు సైబర్ నేరాలు, గంజాయి తదితర దురలవాట్లపై అవగహన కల్పించారు.సాధ్యమైనంత వరకు చెడువ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి



భవిష్యత్ ఉంటుందని సూచించారు. తల్లి దండ్రులు మీ భవిష్యత్ కోసం పడుతున్న కష్టాలను గుర్తు ఉంచుకుని బాగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. చదువుతోనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశంలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

- అభివృద్ధి పనుల్లో త్వరగా పూర్తి చేయాలి
- మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 20:**

ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి వేగంగా పరిష్కరించాలని, పనుల్లో ఎలాంటి నిరక్ష  ్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మణుగూరు మున్సిపాలిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలపై ఎమ్మెల్యే పాయం ప్రత్యేకంగా మున్సిపాలిటీ అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల



సమస్యలను తక్షణమే గుర్తించి వేగంగా పరిష్కరించాలని, పనుల్లో ఎలాంటి నిరక్ష్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టంగా సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన, బాధ్యతాయుత పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ కాలువల పనులను అడిగి తెలుసుకుని అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు వేగంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియలో పారదర్శకత పాటించాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా

- కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిపై నిరసన

**అశ్వాపురం ప్రభాతవార్త డిసెంబర్ 20:**



మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చే విషయంపై,అలాగే 18 లక్షల 30 వేల ఉపాధి హామీ కార్డులను రిజెక్ట్ చేసిన కారణంగా మహాధర్నా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తెలిపారు.ఏఐసీసీ, పిసిసి, డిసిసి మరియు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నేటి ఉదయం 9 గంటలకు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చే విషయంపై అలాగే 18 లక్షల 30 వేల ఉపాధి హామీ పథకం పేర్లను రిజెక్ట్ చేసిన కారణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అశ్వాపురం మెయిన్ సెంటర్ నందు మహా ధర్నా చేపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచ్ లు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఉపాధి హామీ లబ్ధిదారులు, అభిమానులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## ఎస్జీఎఫ్ అండర్ 19 తెలంగాణ జట్టుకు వైష్ణవి రత్న ఎంపిక

- జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న వైష్ణవి రత్న

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు తరఫున అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి రత్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు సంగారెడ్డి ఎస్జీఎఫ్ సెక్రటరీ గణపతి ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలో జరగనున్న ఎస్జీఎఫ్ అండర్ 19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో వైష్ణవి తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.మండల కేంద్రం పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న వైష్ణవిరత్న ఎంపికపై క్రీడా వర్గాలు,శిక్షకులు,కళాశాల అధ్యాపకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

- ఎమ్ ఈ ఓ నాగయ్య

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**

బడి ఈడు విద్యార్థులందరికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని ఏడుల్ల బయ్యారం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎమ్ ఈ ఓ కొమరం నాగయ్య అన్నారు.డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశం మండల పరిధిలోని ఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.పోషణ ఆహారోత్సవాన్ని ప్రధాన ఎజెండాగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా విద్యార్థులకు రాగిజావ, వారానికి మూడు గుడ్లు, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని తెలిపారు.పిల్లలను జంక్ ఫుడ్కు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం,చదువుపై తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## సింగరేణి వేడుకలు పాత పద్ధతిలోనే జరపాలి

- లేనిపక్షంలో వేడుకలను బహిష్కరిస్తాం
- మణుగూరు ఏరియా గుర్తింపు సంఘం నేత వై.రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**




సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పాత పద్ధతిలోనే జరపాలని లేకుంటే వేడుకల బహిష్కరిస్తామని మణుగూరు ఏరియా గుర్తింపు సంఘం, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో విలేకరులతో మాట్లాడారు.సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రతి సంవత్సరం నిర్వహించే సింగరేణి డే వేడుకలు పాత పద్ధతిలోనే నిర్వహించాలని, గత అనేక సంవత్సరాల నుండి సింగరేణిలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల సమక్షంలో యావత్ సింగరేణి అధికారులు, కార్మికుల కుటుంబాలు కలిసి ఒక వేడుకలా జరుపుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం సింగరేణి యాజమాన్యం కేవలం పరిమితంగానే నిర్వహించుటకు నిధులు విడుదల చేస్తూ సర్కిలర్ జారీ చేసిందని దీనిని ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అనునిత్యం బొగ్గు దుమ్ము దులితో శ్రమిస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి కంపెనీకి వేలకోట్ల రూపాయలు లాభాలను ఆర్జించి పెడుతున్న కార్మికుల ను అసంతృప్తి పరిచే విధంగా యాజమాన్యం నిర్ణయం తీసుకుందని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఎమ్మెల్యేలకు 2 కోట్ల రూపాయలను , రాజీవ్ సివిల్ అభయహస్తంపేరిట కోట్లాది రూపాయలను, చివరికి ఫుట్ బాల్ మ్యాచ్ అట గ్రౌండ్ కు రూ. 10 కోట్ల రూపాయలను వెచ్చించిన యాజమాన్యం సింగరేణిలో సింగరేణి వేడుకలు నిర్వహించడానికి నిధులు కేటాయించకపోవడం శోచనీయం అని అన్నారు. సింగరేణిలో కొత్తగూడెంలో సెంట్రల్ ఫంక్షన్, అన్ని ఏరియాలలో సింగరేణి డే వేడుకలు పాత పద్ధతిలోనే నిర్వహించాలని లేనిచో బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘం గా కార్మికుల పక్షాన ఈ వేడుకలను బహిష్కరిస్తామని అన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే నిధులు విడుదల చేసి పాత పద్ధతిలోనే వేడుకలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 20:**

అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత దోసపాటి పిచ్చేశ్వరరావు రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని మిట్ట గూడెం గ్రామపంచాయతీలో గల గోపాలపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి ఓ వాహన ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న దోసపాటి పిచ్చేశ్వరరావు శనివారం అతడి స్వగృహానికి వెళ్లి ప్రమాద బాధితుడి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని మెరుగైన వైద్యం చికిత్స నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందజేశారు.



# ఇల్లందులో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

ఇల్లందు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:




గణితం శాస్త్రీయతకు నిలయమని మండల విద్యాధికారి ఎంఈఓ ఉమాశంకర్ తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం జేబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష ఘనంగా జరిగింది.ప్రశ్నాపత్ర ఆవిష్కరణకు ఎంఈఓ ఉమాశంకర్, హెడ్‌మాస్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. గణితం కేవలం అంకెలు మాత్రమే కాదు, ఖచ్చితత్వానికి, అన్ని శాస్త్రాల మూలానికి నిలయమని ఎంఈఓ ఉమాశంకర్ పేర్కొన్నారు. ఇది విశ్వవ్యాప్త భాష అని కూడా చెప్పారు.విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో మ్యాథ్స్ ఫోరం జిల్లా కార్యదర్శి సయ్యద్ నాగుల్ మీరా, ఉపాధ్యాయులు డి. లక్ష్మీ ృప్రసన్న, నిఖత్ ఫర్వీన్, పి. శ్రీనివాసరావు, బి. భద్రు, వై. వాసవి, టి. రాధా, ఎమ్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వం మనది

- డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న
- బిజెపి నిరంకుశ పాలనపై ధ్వజం
- స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:





రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తల అలుపెరుగని పోరాటం, కష్టాలతోనే ఏర్పడిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న తెలిపారు.జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి శనివారం ఇల్లందులో విచ్చేసిన ఆమెకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.బిజెపి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన దేవి ప్రసన్న, పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంఖి పేరు మార్చడాన్నిఖండించారు. ఇది బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు స్పష్టమైనిదర్శనమని ధ్వజమెత్తారు.ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆదివారం అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.విజయకేతనం ఎగురవేసిన ఇల్లందు నియోజకవర్గంలో 138 గ్రామ పంచాయతీలలో 101లో కాంగ్రెస్ గెలిచినట్టు కొనియాడిన దేవి ప్రసన్న, ప్రజాప్రభుత్వం వాగ్దానాల మేరకు లక్షల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు. కార్యకర్తలు ప్రతి పథకాన్ని గడప గడపకు చేర్చాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ధర్నా కార్యక్రమాలపై దిశానిర్దేశంచేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, భూక్యాదేవా నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్లుదమ్మాలపాటి.వెంకటేశ్వరరావుఎదలపల్లి అనసూయ, మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, సర్పంచులు ధనసరి స్రవంతి, పాయం లలిత, బానోతు శారద మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి ఛీఫ్ సెక్యూరిటి ఆఫీసర్

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:





ఇల్లందు ఏరియాలో సింగరేణి చిప్ సెక్యూరిటీ ఆఫీసర్, బాలరాజు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, భద్రతపరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా అనునిత్యం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించాలని, సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ సమయంలో తమకు కేటాయించిన సెక్యూరిటీ పోస్టులను వదిలి బయటకు వెళ్ళరాదని, విధులలో కఠినంగా వ్యవహరించి సంస్థ ఆస్తులను కాపాడాలని తెలిపారు. తదుపరి చిఫే సెక్యూరిటీ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఇల్లందు ఏరియాకు మొదటి సారిగా విచ్చేసిన బాలరాజు గారిని ఏరియా జీఎం వి.కృష్ణయ్య శాలువాతో సత్కరించారు అలాగే సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లో ఏరియా సెక్యూరిటీ అధికారి సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు తదుపరి ఏరియాలో నిర్వహిస్తున్న సెక్యూరిటీ పరమైన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజిఎం (సివిల్) రవి కుమార్, డి.యై.సి.యం.ఓ జి.వి.నరసింహ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు

# గుంపెన పిఎసిఎస్ బాధ్యతలను చేపట్టిన బి.ఆనందం

- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గాలు రద్దు

అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త:




రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) చైర్మన్లు, డైరెక్టర్లు, పాలకవర్గాలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం పాఠకులకు విదితమే.గత ఆగస్టు 14 న పిఎసిఎస్ పాలకవర్గాల పదవీకాలం ముగిసిన కారణంగా... ప్రభుత్వం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది.అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యకలాపాలను పర్యవేక్షించే అధికారి బాధ్యతలను కొత్తగూడెంలోని డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీస్(డిసిఓ)సీనియర్ ఇన్స్పెక్టర్ బి ఆనందం శనివారం చేపట్టారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బిసిల ఐక్యత అవసరం ఆసన్నమైంది

- 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాటం
- బిసి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

ఇల్లెందు అర్బన్ డిసెంబర్ 20, ప్రభాతవార్త :





జనాభా ఎక్కువా.. పదవులు, ఉద్యోగాలుతక్కువ..ఎంతకాలం ఓటు బ్యాంక్ గా ఉపయోగ పడతాము. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వ పరంగా రావాల్సిన రిజర్వేషన్లు సాధించడం కోసం బి సి ల ఐక్యత,అవసరం ప్రస్తుత తరుణంలో ప్రాముఖ్యత సంతరించకుందని బి సి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇల్లెందు పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు మడత వెంకట్ గౌడ్ రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన తర్వాత మొదటి సారి బి సి రిజర్వేషన్ సాధన సమావేశం శనివారం ఇల్లెందులో నిర్వహించారు.ఈసందర్భంగా.అయిన మాట్లాడుతూ బి సి ఎస్ సి, ఎస్టీ లు వృత్తులు వేరైన మన రక్తం ఒకటేనని అన్నారు.అగ్ర వర్ణ కులాల ఆధిపత్యం లో బి సి లు అణగదొక్కపడుతున్నారని అన్నారు. మనం వార్డు కౌన్సిలర్ కాడనే ఆగిపోతున్నామని,అగ్రవర్ణాలు మాత్రం అన్ని రంగాలలో ఆధిపత్య స్థాయి పదవులు అనుభవిస్తున్నారని అన్నారు.ఓట్లు మనవి,పదవులు,ఉద్యోగాల వారివా అని ప్రశ్నించారు.అగ్రవర్ణ పేదలకు తమ ఉద్యమం వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.ఇల్లెందు నుండి మొదలైన అనేక పోరాటాలు ఆచరణలు విజయవంతం అయ్యాయని అదే స్ఫూర్తి తో నేడు ఇక్కడ జరిగిన బి సి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ సమావేశం పోరాట రూప కల్పన విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి సి జిల్లా,రాష్ట్ర నాయకులు,స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## - ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం..

బిసి సంఘాల ఐక్యవేదిక సదస్సులో పాల్గోన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య కు బి సి సంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూఇల్లందు ప్రాంత వాసి మడత వెంకట్ గౌడ్ బిసి సంఘాల జెఏసి కన్వీనర్ గా నియమితులు అవ్వడం శుభపరిణామనీ అన్నారు.బి సి లకు 42 రిజర్వేషన్ కల్పిస్తాం అనే నినాదానికి మా కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు.ఇల్లందు ప్రాంతం లోని ఎస్ టి బి సి ఎస్ సి జనాభా కలిసి జీవనం కొనసాగిస్తుంటారనీ అన్నారు.ఈ ప్రాంతంలో కులమాతాలకు సంబంధం లేకుండా బంధు వరసలతో పిలుచుకుంటు కలిసి మెలిసి ఉంటాం మని అన్నారు.ఈ జిల్లాలో మేము షెడ్యూల్ కులాలకు చెందిన ఎమ్మెల్యేలం అయినప్పటికి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు కేంద్రప్రభుత్వంపై ప్రభుత్వ పక్షాన కొట్లాడుతామని అన్నారు.సదస్సుకు అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే కనకయ్య ని,బిసి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌ని గజమాలతో జెఏసి నేతలు సత్కరించారు.



## పదవులు అలంకారం కాదు.. బాధ్యత

### లింగాలపల్లి విజయోత్సవ సభలో గుమ్మడి నర్సయ్య

దమ్మపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: పదవులు రావడం అంటే అలంకారం కాదని అది ఒక ప్రధానమైన బాధ్యత అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని లింగాలపల్లిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో మాస్ లైన్ అభ్యర్థులు విజయం సాధించగా శనివారం గ్రామంలో విజయోత్సవ సభ నిర్వహి






ంచారు. పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యలు పాల్గొని మాట్లాడారు. ప్రలోభాలు, బెదిరింపులకు లొంగకుండా లింగాలపల్లి గ్రామ ప్రజలు డబ్బు, మద్యం, మాంసానికి మోసపోకుండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని ఆదరించి అభిమానించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్, వార్డు నెంబర్లను గెలిపించటం అభినందనీయమని అన్నారు. గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లు అత్యంత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాల్సినటువంటి అవసరం ఉందని, అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీతో పంచాయతీని అభివ ద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ముద్ద భిక్షం, గోకినపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్, కురసం ముత్యాలరావు, సర్పంచ్ ఊకే అప్పారావు, ఉప సర్పంచ్ సోయం నాగేశ్వరావు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికెడివి కళాశాలలో మాథ్స్ టాలెంట్ టెస్ట్

### 13 మంది విద్యార్థులకు నగదు బహుమతి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: వికెడివి కళాశాలలో శ్రీనివాస రామానుజం జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్షకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 69 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి శనివారం కళాశాల ప్రాంగణంలో బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ గురుకుల నుండి ప్రథమ ఎస్‌కె నాజియా రూ.3వేలు, ద్వితీయ సుహాన (రూ.2వేలు), ఎం ప్రవీణ్ (రూ.2వేలు), ఎం లాస్యభారతి, డి సహస్ర, పి హర్షిత తృతీయ రూ.1000 గెలుపుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ఎం కాత్యాయని ప్రథమ (రూ.3వేలు), జి లిఖిత, ఎన్ రీనా (ద్వితియ రూ.2వేలు), టి హాసిని, మనస్విత, ఈశ్వర ఆనంద్, సువర్ణలు (తృతీయ బహుమతి రూ.1000) చొప్పున గెలుపుచున్నారు. మొత్తం 13 మంది విద్యార్థులకు రూ.21వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## పేట హైస్కూల్‌లో పోషకాహారోత్సవం

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేట హైస్కూల్‌లో పోషకాహారోత్సవాన్ని నిర్వహించారు. 3వ శనివారం తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా



విద్యార్థులకు పోషక విలువల ఆహారం ప్రాముఖ్యతను తెలయపర్చేందుకు పోషక ఆహారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యయురాలు పరుచూరి హరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు ప్రతి రోజు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, బైట దొరికే జంక్ ఫుడ్ కి దూరంగా ఉంచాలని, తాజా కూరగాయలతో పాటు, పళ్ళు కూడా అందేలా చూడాలని అన్నారు. మంచి ఆరోగ్యం కలిగిన పిల్లలు చదువులో రాణిస్తారని అన్నారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన గ్రామశాఖ అద్యక్షుడు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండలంలోని ఊట్లపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సర్పంచ్ లక్ష్మి ్ర కుమారికి అమూల్యమైన ఓట్లతో ఘనవిజయం సాధించిపెట్టిన ప్రజలకు



కాంగ్రెస్ గ్రామ శాఖ అద్యక్షుడు కొవ్వాసి దుర్గారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చూపిన విశ్వాసం, ప్రేమ, ఆదరణ కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ విజయం కేవలం వ్యక్తిగత విజయం కాకుండా, ఊట్లపల్లి గ్రామ అభివ ద్ధికి, ప్రజాస్వామ్య విలువలకు, కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు దక్కిన ఘన విజయం అని ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, గ్రామ అభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, సమస్యల పరిష్కారంలో సర్పంచ్ లక్ష్మి ్ర కుమారి నిబద్ధతతో పనిచేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో ఊట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు.

## మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మికి ఘనంగా సన్మానం

నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మకి శనివారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము నందు ఆ దేవాలయం పాలకమండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, పాలకవర్గ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సామాల కోటేశ్వరరావు, కాసాని నాగేశ్వరావు, కనమర్లపూడి బద్రి, అనంత సత్యనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, బొడ్డు పటేల్ తదితరులు పాల్గొన్నారు.






## శునకాల్లో విస్తరిస్తున్న చర్మ వ్యాధి

### వ్యాధి సోకిన శునకాలు వీధిలో సంచారం

### భయాందోళనలో స్థానిక ప్రజలు

దమ్మపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాత వార్త : మండల కేంద్రంతో పాటు చుట్టుప్రక్కల గ్రామలలో శునకాలలో చర్మవ్యాధి (గజ్జి) వ్యాప్తి చెందుతుంది. చర్మవ్యాధి సోకిన కుక్కలు గ్రామంలో సంచరిస్తుంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల చర్మంపై గోమార్లు, తవిటి పురుగులు, మిన్నల్లులు వంటివి శరీరంలోకి







చేరటంతో ఈ వ్యాధి సోకుతుందని, ఈ వ్యాధిని స్కెబీస్ వ్యాధి అంటారని పశువైద్యాధికారిణి తేజ రాణి అన్నారు. ఈ వ్యాధి సోకటం ద్వారా శునకాలలో రక్తహీనత, జుట్టు ఊడటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కలుగుతాయన్నారు. శునకాల వల్ల మనుషులకు కూడా ఈ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయన్నారు. పెంపుడు కుక్క లను వీధిలోకి వెళ్ళనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుక్కల వల్ల మనుషులకు ఇబ్బంది కలిగితే వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి సోకిన కుక్కలకు వైద్యం అందించి జనావా సాలకు దూరంగా ఉంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. శునకాలకు చికిత్స అందిస్తాం. స్కెబిస్ వ్యాధి సోకిన శునకాలకు వ్యాక్సిన్ , మందులు అందుబాటులో ఉన్నాయని పంచాయితీ సిబ్బంది సహకరిస్తే వ్యాధి సోకిన శునకాలకు చికిత్స అందిస్తాం. పశు వైద్యాధికారిణి తేజ రాణి దమ్మపేట ఫిర్యాదు చేస్తాం. గ్రామ సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. కొత్త సర్పంచ్ , పాలకవర్గం కొలువు తీరాక శునకాల వల్ల కలుగుతున్న ఇబ్బందులపై పంచాయితీ సర్పంచ్, కార్యదర్శులకు ఫిర్యాదు చేస్తాం. నల్లగట్ల సత్యంబాబు దమ్మపేట గ్రామ నివాసి

## దారాకు ఉత్తమ అవార్డు

దమ్మపేట రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా ఉత్తమ అవార్డును దారా మల్లిఖర్జున రావు అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఈ అవార్డును అందించారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా చేసిన సేవలను గుర్తించి అవార్డు అందించారని దారా మల్లికఖర్జునరావు తెలిపారు.



# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆటో డ్రైవర్ బి డ్డ

వైరా రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)





చదువుకు పేదరికం అడ్డు కాదని వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యువతి మాగంటి సుమతి నిరూపించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ఖమ్మం జిల్లా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన మాగంటి బలరాం, సులోచన దంపతులు తండ్రి ఆటో డ్రైవర్ గా తరలి వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు. వీరికి కుమార్తె కుమారుడు ఉన్నారు. కుమార్తె మాగంటి సుమతి స్వగ్రామైన వల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఏడు వరకు, ఎనిమిది నుంచి పది వరకు మండల పరిధిలోని పాలడుగు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసించారు. కుమార్తె సుమతి చదువు పట్ల మక్కువ చూపించడంతో తల్లిదండ్రులు కష్టపడి ఆమెను ప్రోత్సహించారు. బాసర త్రిబుల్ ఐటీలో ఇంటర్ బీటెక్ పూర్తి చేసిన సుమతి టీజీపీఎస్సీ పై మాకుసుమతి టీజీపీఎస్సీ పై మక్కువ చూపించింది. ఎటువంటి కోచింగ్ సెంటర్లకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే చదువుకుంటూ.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఉద్యోగ నియామక పరీక్షకు హాజరై రాష్ట్రస్థాయిలో 3127 వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ ఫోర్ లో 8వ ర్యాంకు, ఎస్సీ కేటగిరి లో 57వ ర్యాంక్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న విడుదల చేసిన గ్రూప్ 3 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వయసులో ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు స్థానికులు పలువురు ప్రముఖులు గ్రామ సర్పంచ్ మన్నెం హనుమంతరావు, వేమూరి పుల్లారావు లు హర్షం వ్యక్తం చేశారు. చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని, తన చదువుకు అమ్మ నాన్న లే ప్రోత్సహించారని, భవిష్యత్తులో ఐఏఎస్ లక్ష్యంగా పెట్టుకున్నానని కలెక్టర్గా పలువురికి సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. తండ్రి బలరాం మాట్లాడుతూ ఇద్దరు పిల్లల్ని మనోధైర్యం కోల్పోకుండా ఉన్నత విద్య కోసం కష్టపడి చదివించానని, కుమార్తె సుమతి చిన్నతనం నుండి చదువులో మంచి ర్యాంకులు సాధించిందని ఆమె పట్టుదల చూసి ఉన్నత విద్య చదివించేందుకు సహాయం చేశామని, తన కుమార్తె కలెక్టర్గా చూడడమే తన ఆశని తెలిపారు.

# సింగరేణి మండల ఉపసర్పంచ్‌లు వీరే

కారేపల్లి: డిసెంబర్ 20 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో ఉపసర్పంచ్‌ల ఎన్నికను అధికారులు నిర్వహించారు. ఎన్నికలు జరిగిన 35 పంచాయతీలకు సంబంధించి ఉపసర్పంచ్‌లను అధికారులు ప్రకటించారు. అప్పాయిగూడెం ఉపసర్పంచ్‌గా ఎట్టి సంధ్యారాణి, భాగ్యనగర్‌తండా గుగులోత్ బిక్కులాల్, బాజుమల్లాయిగూడెం పోతురాజు ఉపేంద్ర, భజ్యాతండా భూక్యా మోహన్‌రావు, చీమలపాడు గుజ్జర్లపూడి స్వాతి, చిన్నమడెంపల్లి ఎజ్జు స్వర్ణలత, దుబ్బతండా భూక్యా బాబి, గాదెపాడు నన్నెబోయిన ఉపేందర్, గంగారంతండా తేజావత్ శైలజా, గేటుకారేపల్లి కందుల శ్రీనివాసరావు, గేటురేలకాయలపల్లి ధర్మసోత్ కోటేష్, గుంపెళ్లగూడెం భూక్యా శంకర్, గుట్టకిందిగుంపు మహమ్మద్ ప్రవీణ్, శైత్రాంతండా పోలెబోయిన నర్సింహారావు, కోమట్లగూడెం జాగటి మోనిక, కొమ్ముగూడెం పూనెం రమ, మాదిరం బానోత్ మంగ, మంగలితండా బానోత్ మల్సూర్, మాణిక్యారం భూక్యా సునిత, మొట్లగూడెం తాటి రామారావు, నానునగర్‌తండా ధారావత్ లాలు, పాత కమలాపురం బానోత్ స్వాతి, పాటిమీదిగుంపు తాటి మంజుల, పేరుపల్లి మల్లెల పావని, పోలంపల్లి గుగులోత్ సర్వన్, రావోజితండా పోదెం సావిత్రి, రేగులగూడెం ఆవుల సత్యనారాయణ, రేలకాయలపల్లి జర్పుల కస్నా, సీతారాంపురం మర్సకట్ల నాగేశ్వరరావు, సింగరేణి పెద్దమ్మ భాగ్యలక్ష్మి, సూర్యతండా దారావత్ సునీత, తొడితలగూడెం దొనకొండ సుస్మిత, ఉసిరికాయలపల్లి పొడుగు విజయ, విశ్వనాధపల్లి బమ్మల ధనమ్మ, ఎర్రబోడు కడియాల రమాదేవిలు ఎన్నికైనారు. వీరికి అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కామేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వేడుకలను సాంప్రదాయ బద్ధం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. సెమీ క్రిస్మస్ ప్రాధాన్య తను వివరించారు. పండుగ వాతావరణం లో కోలాహాలంగా నిర్వహించిన ఈ వేడుక ల్లో హెచ్ ఈ ఓ కే. వెంకటేశ్వర్లు, హెల్త్ సూ పర్వైజర్లు జె. శ్రీనివాసరావు, నరేందర్ నా యక్, రాధాకృష్ణ, హెచ్ వి లక్ష్మి, స్టాఫ్ నర్స్ పుష్పలత, దీనా కుమారి, హెల్త్ అసి స్టెంట్లు గోవింద తిరుమలయ్య, జి. రాంబా బు, శ్రీనివాస్, ఏఎన్ఎంలు ఎస్. రమాదే వి, వెంకటరమణ, తులసి, ఉష, రేణుక రాణి, చిన్ని పాల్గొన్నారు.



## ఏసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

వైరా టౌన్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)

వైరాలో లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ కంటి హాస్పటల్ నందు ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని. కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచం లోని క్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది. కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు. పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది పేద వృద్ధులకు వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు. నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించారు. తొలుత ఫాస్టర్ రెవరెండ్ వివిఎన్ లాజరస్ యపప్రాస్ పాస్టరేట్ చైర్మన్ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి నిర్వాహకులు బోధన చేసి కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు, క్లబ్బుల సెక్రటరీలు కోశాధికారులు చెరుకూరి శ్రీనివాసరావు, గంగవరపు కిషన్, ఉయ్యూరి రామకృష్ణ, గద్దె నీరజ, ముళ్ళపాటి సీతారాములు, బోళ్ళ గంగారావు, మాదినేని సునీత, జాల మహాలక్ష్మి, మరికంటి రాంగోపాల్, తోటకూర శ్రీకాంత్ వీరంశెట్టి సీతారాములు, రంగా జనార్దన్ రావు, గుమ్మ రోశయ్య పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ సేవ.. సమాజాభివృద్ధికి తోవ



కారేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ సేవ ద్వారా విద్యార్థులకు సమాజాభివృద్ధి కి దారి చూపుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి అన్నారు. మండల పరిధిలోనిపేరేపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి విద్యార్థులు తో ఎన్ఎస్ఎస్ శీతాకాలపు ప్రత్యేక క్యాంపు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత పర్యావరణం కాపాడుట, మూఢనమ్మకాలను వదిలిపెట్టుట...బడి మానేసిన విద్యార్థులు ను పాఠశాలలకు పంపుట. యాంటీ డ్రగ్స్ మద్యపానం నిషేధం వంటి కార్యక్రమాలు 7 రోజుల నిర్వహిస్తారన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శ్రమదాన పనులు చేయడం, మొక్కలు నాటడం, రక్తదానం చేయడం, మూఢనమ్మకాలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు వలంటీర్లు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ , ఎం పి ఓ రవీంద్రనాద్ పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మావతి రావూరి శ్రీనివాసరావు బానోతు వీరభద్రం, సురేష్, కొండపల్లి అనిల్ కుమార్ యాకయ్య, లక్ష్మణ్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి. సుధారాణి, తమ్మి శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే



కారేపల్లి: ప్రభాత వార్తా

సింగరేణి మండలం స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన పలువురు సర్పంచులు శనివారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కొత్తగూడెం లో స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సర్పంచులకు శాలువాలు కప్పి, బొకేలు అందించి, శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు కష్టం కలగకుండా, పార్టీ అభివృద్ధికి సహకరించాలన్నారు. మండలంలోని గ్రామాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తా అన్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో దుబ్బ తండా సర్పంచ్ మత్రూ నాయక్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత భావ్ సింగ్, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, ఉసిరికాయలపల్లి సర్పంచులు భూక్య పద్మ వాచ్య, ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు, భూక్య రంజిత్ కుమార్, గుగులోత్ వరలక్ష్మి రాజు, వారితో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన అలవర్చుకోవాలి

కామేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి ( హ్యూమన్ పాపిలో మా వైరస్) పై శనివారం అవగాహన నిర్వహించారు. జనరల్ గా క్యాన్స ర్ లో రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, ఊ పిరితిత్తుల క్యాన్సర్, గర్భాశయ ముఖద్వా రా క్యాన్సర్ వలన చాలా మరణాలు సం భవిస్తున్నాయి. వాటిని అరికట్టుటకు ము ఖ్యంగా బాలికలకు 14 సంవత్స రాలు దాటగానే 15 సంవత్సరం లోపల హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం వలన ఆడపిల్లల్లో వ చ్చే గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను అరికట్టవ చ్చునని డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెచ్ఐఓ కే. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ లు జె. శ్రీనివాస్, నరేంద్రనాయక్, రాధాకృష్ణ, హెచ్ వి లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గోవింద తిరుమల య్య, జి. రాంబాబు, శ్రీనివాస్, ఎల్టి కల్లూరి ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు వెంక టరమణ, ఉష, ఎస్. రమాదేవి, రేణుక రాణి, తులసి, చిన్ని, దీన కుమారి, కొత్త పల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# అందరివాడు "సుబ్బారెడ్డికి" పట్టం కట్టిన ప్రజలు...



## - రేజర్ల ఎన్నికల్లో "క్లీన్ షిప్"...

**సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

మంచి పనులు చేయాలని ఆలోచన ఉండాలే కానీ వయసుతో నిమిత్తం ఉండదు, అదే తరహాలో పిన్న వయసులో ఉన్నభీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంతో రాజకీయ తల పండిన వ్యక్తి లాగా గ్రామంలో రాజకీయ పార్టీలకతీతంగా ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరినే భుజానేసుకుని నేనున్నానంటూ వారు సమస్యలను పరిష్కరించుకుంటూ వస్తున్న ఈయనకు ప్రజలు ఈనెల 17జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అందరివాడిగా ప్రజలు గుర్తించి అద్భుతమైనఫలితాలతోపట్టం కట్టా రనుటలో అతిశయోక్తి లేదు. ఈ గ్రామంలో అదే సామాజిక వర్గానికి చెందిన ఎంతోమంది శ్రీమంతు లు ఉన్నప్పటికీ సుబ్బారెడ్డి గ్రామానికి, ప్రజలకు కావలసిన పనులు నిరంతరం వారి వెంటే ఉంటూ చేసే సేవకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు మద్దతు ఇవ్వటమే ఈ గెలుపుకు ప్రధాన కారణంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు భీమిరెడ్డి సుబ్బారెడ్డి అత్యంత సన్నిహితుడుగా ఉంటూ నియోజకవర్గంలో ఏ గ్రామంలో జరగని అభివృద్ధి పనులు ఈ గ్రామానికి ఈ రెండేళ్ల కాలంలో దాదాపు పది కోట్ల రూపాయలకు పైగా హెచ్చించి సిసి రోడ్లు , సైడ్ డ్రెమ్స్, కమ్యూనిటీ హాల్, పేదలకు రేషన్ కార్డు కార్డులు ఇందిరమ్మ ఇల్లు , సింగరేణిలో భూములు కోల్పోయిన సన్న చిన్న కారు రైతులకు దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు పరిహారం ఇప్పించటం, గ్రామంలో విజయవాడ టు సత్తుపల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డుపక్కనకోట్లాది రూపాయల విలువైన 8:30 ఎకరాలు



భూమిలో నిరుపేదలైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి సిద్ధం చేసి ఉంచినట్టు తదితర ఎన్నో ప్రజల అవసరాలు తీర్చుకుంటూ వస్తున్న సుబ్బారెడ్డికి గ్రామంలోని ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు సైతం ప్రభాతవార్త ముందు పనిచేసే వ్యక్తికి తాము సైతం మద్దతు ఇస్తున్నామని అనటం విశేషం.

## - వెయ్యి ఓట్లు పైగా మెజార్టీతో గెలుపు...

ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్అభ్యర్థి భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి మాతృమూర్తి భీమిరెడ్డి అరుణ 1000 ఓట్ల పైగా మెజార్టీతో విజయం సాధించటంతోపాటు, ఉన్న 12 వార్డుల్లో 11 వార్డులు కైవాసం చేసుకొని గ్రామంలో క్లీన్ షిప్ చేశారు. గ్రామంలో ఇంతటి మెజార్టీతో గెలిపించి క్లీన్ షిప్ చేసినన ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీగా వెళ్లి కృతజ్ఞతలుగా తెలియజేశారు. భారీ మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన భీమిరెడ్డి అరుణ తో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై గ్రామంలో ర్యాలీ జరుపుకొని టపాసులు కాల్చుకుంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# చుక్కల దుప్పులు రక్షణకు గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు...

**సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

సత్తుపల్లి లోని నీలాద్రి అర్బన్ పార్క్ లోని చుక్కల దుప్పులకు రక్షణ కల్పించడానికి ఖమ్మంజిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి మంజుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్ పనులు అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు రేంజ్ అధికారి స్నేహలత శనివారం పత్రికలకు తెలిపారు. అర్బన్ పార్క్ లో ఇటీవల చుక్కల దుప్పుల కోసం తుపాకులతో వేటాడి విందు భోజనాల్లో దుప్పుల మాంసం వడ్డించారనే ఫిర్యాదులు రావటం సంబంధిత వేటవాళ్లను అదుపులోకి తీసుకొని వన్యప్రాణి చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. అర్బన్ పార్క్ ఉత్తర భాగంలో ఉన్న గోడ ఎత్తు తక్కువ ఉండటం వల్ల దుప్పులు బయటకు వెళుతున్నాయని జంతు ప్రేమికులు, వాకర్స్, ప్రజలు అధికారులకు ఫిర్యాదు లు చేయడం జరిగింది. ఈ మేరకు అటవీ ఉన్నతాధికారులు స్పందించి శాశ్వతమైన గోడ నిర్మాణం అయ్యేంతవరకు



దుప్పుల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం తాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్ సింగరేణి సంస్థ సౌజన్యంతో చేపట్టడం జరుగుతుందని రేంజర్ వివరించారు. ఇటీవల అర్బన్ పార్కులో అక్రమంగా ప్రవేశించి వన్యప్రాణుల నేరానికి పాల్పడిన వాహనం నెంబర్ టిఎస్ 28 బి 5559 ను సీజ్ చేయటం జరిగిందని ఈ ఘటనపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని రేంజర్ స్నేహలత వివరించారు.

# తుంబూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు....

**సత్తుపల్లి డిసెంబరు 20 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం తిరుప్పావై పూజా కార్యక్రమాలు శనివారం ఆలయ అర్చకులు తిరునగరి పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు వెంకటేశ్వర స్వామి దీక్షలు తీసుకొని నెలరోజులపాటు నిత్య పూజ కార్యక్రమాలు, సాయంత్రం తిరుప్పావై సేవ తీర్థప్రసాదాలు విశిష్ట లలిత సహస్రనామ పారాయణాలు నిర్వహిస్తుంటారని ఆలయ అర్చకులు తిరునగరి పవన్ కుమార్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు



చేయగా భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన కూసం పూడి వీరబాబు, మాజీ జెడ్పిటిసి కూసం పూడి రామారావు, తాళ్లూరు గాంధీ, కారుమంచి రవి, శేషు బాబు, పలువురు గ్రామస్తులు హాజరైనారు.

# కోడిపందాలు పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు....

## - పోలీసు వారి హెచ్చరికలు...



**.సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగ పర్వదినాల సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట లాంటి జూధాలు, ఆడుతున్న, నిర్వాహకులను, ఎట్టి పరిస్థితిలో ఉపేక్షి ంచేది లేదని పోలీసు వారు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు మేరకు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ పర్యవేక్షణలో గ్రామాల్లో గట్టిగా ఏర్పాట్లు చేసినట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి శనివారం పత్రికలకు వివరించారు. సంవత్సరం చివరి రోజు అయిన డిసెంబర్ 31, సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు ఎక్కువ రావటం తో గ్రామం విడిచి వెళ్లేటటువంటి వారు ఇళ్లకు తాళాలు వేసుకుని డబ్బులు విలువైన బంగారపు వస్తువులు ఇళ్ళలో పెట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ పత్రికల ద్వారా తెలిపారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పల్లె ప్రాంతాల్లో కోళ్ల పందాలు శిబిరాలు వేయటం, శిబిరాలు నిర్వహించిన, కోళ్ల కత్తులు కట్టిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని పందాలు నిర్వహించిన వారిపై కోడిపందాలు వేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ప్రత్యేక నిఘా సీట్లు తెరవబడతాయని, బైండ్ ఓవర్ చేయపడతాయని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి హెచ్చరించారు.




# జేవిఆర్ ఓసిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...

**సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త :**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్ఓసి నందు సెమీ క్రిస్మస్ వేడుక లు శనివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ హాజరై క్రిస్టియన్ సోదరులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జెవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ ముక్కు శ్రీనివాస్ , ఎస్ ఓ యం, బి రాజేశ్వరరావు ,ఎస్ ఓ ఎం జి కళ్యాణ్ రామ్ ,ఎస్ సుధాకర్ బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ, శ్రీతారామరాజు, ఐఎన్టీయూసీ నరసింహారావు ఫిట్ సెక్రటరీ ఏఐటియుసి, ఎం.రామారావు ఫిట్ సెక్రటరీ ఐ ఎన్టియుసితదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.


# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## - మాజీ ఎమ్మెల్యే సండ్ర..

**పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గ్రామాల్లో ప్రజల మన్ననలను పొందాలంటే ప్రజలు మెచ్చే విధంగా పనిచేయాలని కష్టపడి పనిచేసే నాయకులకు విజయం ఎల్లప్పుడూ ఉంటుందని దీనికి ప్రత్యక్ష నిదర్శనం పంచాయతీ ఎన్నికలేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వి.ఎం.బంజర్ లోని సప్తపది ఫంక్షన్ హాల్లో ఇటీవల గెలిచిన బిఆర్ఎస్ పార్టీ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 గ్రామ పంచాయితీ ల్లో మన సర్పంచ్ లు గెలుపొందారని, మరో 10 చోట్ల స్వల్ప తేడాతో ఓటమి చెందారని అన్నారు. ప్రజలతో ఉండి ప్రజల అవసరాలు తీర్చే ప్రతి ఒక్కరు విజయం సాధిస్తారని రానున్న రెండు సంవత్సరాల్లో వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. గ్రామాల్లో జరిగే ఎన్నికలకు కూడా అధికార పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనివలన బిఆర్ పార్టీకి లాభం తప్ప నష్టం కాదని,వచ్చే ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా ఓటమిపాలైన గెలిచిన అభ్యర్థులను పేరుపేరునా పిలిచి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల.వెంకటరావు, మాజీ జడ్పిటిసి చెక్కిలాల.మోహన్ రావు, మాజీ ఎంపీపీ లక్కినేని.అలేఖ్య వినీల్,ఏఎంసీ మాజీ చైర్మన్ చెక్కిలాల.లక్ష ్మణరావు, బిఆర్ఎస్ నాయకులు లక్కినేని.వినీల్ బాబు, కోటగిరి.సుధాకర్ బాబు, మందడపు.అశోక్ కుమార్, కొప్పుల.గోవిందరావు, గువ్వల వెంకటరెడ్డి, భూక్యా.రాజబాబు, వేముల.సురేష్ బాబుచ శీను, పసుమర్తి.వెంకటేశ్వరరావు, చింతనిప్పు. సత్యనారాయణ, కొత్తగుండ్ల. అప్పారావు, కాకా. సీతారాములు, చెలికాని.నీలాద్రి బాబు,గువ్వల. వెంకటరెడ్డి, ఏటుకూరి. చిన్న బాబు,తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ బెదిరింపులకు ఎవ్వరు భయపడవద్దు...

**ఎల్లప్పుడు మీ వెంట నేనుంటా..**

**పంచాయితీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రజా పాలనకు ఓ గుణపాఠం**

**విజేతలు నిబద్ధతతో పనిచేయండి పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు గట్టి గుణపాఠం చెప్పాయని పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో నేలకొండపల్లి మండలం నందు బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు శనివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు విజేతలకు శాలువాలు కప్పి, పూల బొకేలను అందజేసి ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలని కోరారు. అధికార పార్టీ నుంచి మీకు ఎలాంటి



వేధింపులు ఎదురైనా భయపడవద్దు, మీకు ఎల్లప్పుడూ నేను వెన్నంటి ఉండి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాల లోని గ్రామీణ ప్రజలకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్, చెరువుమాదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్య, రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ దండా రంగయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, మరికంటి ధనలక్ష్మి, నెల్లూరి లీలాప్రసాద్, యాతాకుల భాస్కర్, డేగల మమత, షేక్. హుస్సేన్, ఎండి. వాజిద్, కోటి శ్రీనివాసరావు, నంబూరీ సత్యనారాయణ, తెలగొర్ల లింగస్వామి, మస్తాన్, మాదాసు ఆదాం, బట్టపోతుల ప్రకాశం, రేపాల సూరయ్య, కాసాని వెంకట్, బాజా నాగేశ్వరరావు, విజేతులైన వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం నిరక్ష్యం

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు ధ్వజం**

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం కొత్తకొత్తూరు గ్రామం నందు జరిగిన విలేకరుల సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ అన్ని రంగాలలో దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం సవతితల్లి



ప్రేమ చూపిస్తోందని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కూడ కల్పించటం లేదని అన్నారు. కొత్తగూడెంకోవ్వూరు రైల్వే లైన్ నేటి వరకు పూర్తి చేయలేదని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. కొవ్వూరుభద్రాచలం రోడ్ 140 కి.మీ. నూతన బ్రాడ్ గేజ్ 20082010 బడ్జెట్ లో మంజూరైనప్పటికీ నిర్మాణంలో నిరక్ష్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల పట్ల కేంద్ర పాలకులకు చిన్న చూపు తగదని ఆయన అన్నారు. పెండింగ్ రైల్వే లైన్ పూర్తి చేయాలని, సంబంధిత కేంద్ర మంత్రి తో పాటు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాయటంతో పాటు క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో టీజేఎస్ మద్దతు తో విజయం సాధించిన నూతన సర్పంచ్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పై టీజేఎస్ గ్రామాల వారీగా సర్వే నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో టీజేఎస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్ నాయక్, తీగ రాములు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుచరుడి పాడె మోసిన మంత్రి పొంగులేటి..

*కూసుమంచి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :*

పాలేరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అంతిమయాత్ర శనివారం అశ్రునయనాల నడుమ ముగిసింది. రామిరెడ్డి కుమారుడు విదేశాలలో ఉన్న



కారణంగా దేహాన్ని మమత హాస్పిటల్ ఫ్రీజర్ నందు భద్రపరిచి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరై రామిరెడ్డి పాడె మోసి అనుచరునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి భావోద్వేగానికి లోనైనారు. మంచి లక్ష్యంతో పార్టీని నడిపించే నాయకున్ని కోల్పోవడం బాధగా ఉందని అన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి, ధైర్యంగా ఉండాలని కోరారు. ఎంత చేసినా రామిరెడ్డి లాంటి నిబద్ధత కలిగిన నాయకున్ని మనం తీసుకురాలేమని అన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పిఏసిఎస్ సొసైటీలకు పర్సన్ ఇంచార్జ్ ల నియామకం

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాల రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వలు జారీ చేసింది. ఈ మేరకు నేలకొండపల్లి మండలం లోని 10 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సహకార శాఖ లోని అధికారులను పర్సన్ ఇంచార్జ్ లను నియమించారు. మండలం లోని పైనంపల్లి, రాజారాంపేట, నాచేపల్లి, నేలకొండపల్లి సంఘాలకు ఖమ్మం సహకార శాఖ అసిస్టెంట్ రిజిష్టార్ యం. రాజశేఖర్, మోటాపురం సంఘంకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ యం.డీ.అసిఫ్ అన్వర్, చెన్నారం, రామచంద్రాపురం సంఘాలకు సీనియర్ అసిస్టెంట్ యం.మైకుమారి, బోదులబండ, మండ్రాజుపల్లి, రాజేశ్వరపురం సంఘాలకు సహకార శాఖ సీనియర్ అసిస్టెంట్ బీ.రవి లను నియమిస్తూ సహకార శాఖ డైరెక్టర్ నుంచి శనివారం ఉత్తర్వలు జారీ చేశారు.




# మంచి మిత్రుడిని కోల్పోయాను : కందాల

*కూసుమంచి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :*

మంచి మిత్రున్ని కోల్పోయానని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం పాలేరు గ్రామంలో యడవల్లి రామిరెడ్డి భౌతికకాయాన్ని కుటుంబసమేతంగా సందర్శించి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ రామిరెడ్డి తనకు మంచి మిత్రుడని, ఈ లోకాన్ని విడిచి కానరాని లోకాలకు వెళ్లడం బాధకరం అన్నారు. రామిరెడ్డి కుటుంబానికి భగవంతుడు ఎల్లవేళలా అండదండగా ఉండాలని కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కందాళ వెంట ఆయన సతీమణి విజయమ్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, పార్టీ మండల కార్యదర్శి ఆసిఫ్ పాషా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన తప్పని సరి

**మండల వ్యవసాయ అధికారి యం. రాధ వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

రైతులకు బుకింగ్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ వెల్లడించారు. శనివారం చెరువుమాధారం గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు ఆమె వివరించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి యం.రాధ మాట్లాడుతూ సాగు చేసిన పంటలకు సరిపడా యూరియ సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియ బుకింగ్ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి తెస్తుందని ఆమె చెప్పారు. రైతులు యాప్ ద్వారా యూరియను బుక్ చేసుకోవాలని ఆమె చెప్పారు. రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు. ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకుని మరుసటి రోజు లోపు డీలర్ వద్ద యూరియ కొనుగోలు చేయవచ్చునని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**నేడు కూర్మావతారంలో స్వామి వారి దర్శనం**

**స్వామివారి సేవలో తరించిన పాత మార్కెట్ కూరగాయల వర్తక సంఘం**

**హాజరైన ఎమ్మెల్యే డా. తెల్లం**





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు మొదటిరోజు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని ప్రథమ అవతారమైన మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. మొదటగా అర్చక స్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పుర వీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. దామోదర్ రావు దంపతులు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు.రామయ్య తిరిగే రోడ్లన్ని కలావు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు మత్స్యావతార విశిష్టతను వివరించారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారమని, ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞాననిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అవహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

### స్వామివారి సేవలో తరించిన పాత మార్కెట్ కూరగాయల వర్తక సంఘం

అధ్యయనోత్సవాలలో భాగంగా స్వామివారి అలంకార ఏర్పాట్లు రోజుకో సంఘం చూసుకోనుండగా శనివారం మొదటి అలంకారమైన మత్స్యవతారం ఏర్పాట్లను పట్టణంలోని పాత మార్కెట్ కూరగాయల వర్తక సంఘం సభ్యులు ఏర్పాటు చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తిరువీధి సేవలో భాగంగా బయలుదేరిన స్వామివారి పల్లకిని తమ భుజాలపై మోస్తూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ జపంతో భక్తి పరవశం పొందారు. ఈ తరుణంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మత్స్య అవతారంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### నేడు కూర్మావతారం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం శ్రీమహావిష్ణువు అవతారాలలో రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. "దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలుగుతాయని వేదపండితుల ఉవాచ.

# ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్**



ఖమ్మం డిసెంబర్ 20, ప్రభాతవార్త:

ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శనివారం ఖమ్మం నగరం బల్లేపల్లి లోని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్లో జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనల వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్న, చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు.దేశ మాజీ రాష్ట్రపతి మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకొని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు గొప్ప గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవాలని మంత్రి సూచించారు.ఖమ్మం జిల్లా విద్యారంగంలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఉపయోగం ఉండదని, మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. విద్యా ప్రమాణాలు పెరగడానికి ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు అందించాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయాలని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో ఎటువంటి అవసరం ఉన్న వెంటనే విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సంప్రదించాలని అన్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కార్యక్రమానికి 900 పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్స్ ఉపయోగపడ్తాయని అన్నారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మన చదువు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఆలోచించాలని, పాఠశాలలో చదివిన పరిజ్ఞానం ప్రాక్టికల్ గా ఎక్కడ ఎలా వాడాలి అనే అంశాన్ని విద్యార్థులు లోతుగా ఆలోచించాలని, అప్పుడే చదువు మనకు బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

**పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఆదివారం జగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ...ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం !! కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

**అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ**

**మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు**

**రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా!!ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిరక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ !! డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని అదేశించారు

# స్మార్ట్ ఫోన్ తో..జర భద్రం -శరీరంపై రేడియేషన్ తీవ్ర ప్రభావం.

## ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం.- జాగ్రత్తలే మేలంటున్న వైద్యులు. .నిపుణులు.

**ఏన్కూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

సెల్ ఫోన్ వాడకం అనేది నేడు విశ్వ వ్యాప్తమైపోయింది.ఎక్కడ చూసిన ఫోన్ లో దర్శనమిస్తూ నిత్యవసర వస్తువులుగా మారిపోయాయి.అవి లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేని స్థితికి వచ్చామంటే అతిశయోక్తి కాదు..ఉదయం లేచింది మొదలు..రాత్రి



నిద్రపోయే వరకు దాని తోనే కాలం గడిపేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగం ప్రజల జీవితంలో..సర్వసాధారణ మైపోయింది.ఒకప్పుడు మనిషికి కంటి నిండా..నిద్ర..కడుపు నిండితే చాలనుకునేవారు.కానీ ప్రస్తుతం పరిస్థితులకు అందుకు భిన్నంగా మారుతున్నాయి.ఆహారం లేకుం డా ఉంటారేమో కానీ..సెల్ ఫోన్ లేకుండా ప్రస్తుతం ప్రజలు ఉండలేని పరిస్థి తి.బ్యాటరీ అయిపోయినా..డేటా అయిపోయినా..తెగ ఆందోళన చెందుతూ ఏదో కోల్పోయినట్లు హడావుడి చెందుతారు.అయితే స్మార్ట్ ఫోన్ వల్ల వచ్చే లాభాలు కంటే..నష్టాలు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు..నిపుణులు..అధ్యయ నాలలో వెల్లడవుతున్నాయి.ఈ మధ్యకాలంలో స్మార్ట్ ఫోన్ లో గేమింగ్ వ్య సనం కూడా చాలా పెరిగింది.గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఇది ఎంత ప్రాణాంతకమో కూడా నిరూపితమైంది. ఉరుకుల పరుగుల జీవితం.. ఇంట్లో పనులు..పిల్లల వాళ్ళ హోంవర్కులు..వీటన్నిటికీ తోడు బయటకు వె ళ్లి యాక్టివ్ సోషల్ లైఫ్ గడిపే అవకాశం ఈ మధ్యకాలంలో బాగా తగ్గిపోయిం ది.ఈ పరిస్థితుల్లో సెల్ ఫోన్ మన బెస్ట్ ఫ్రెండ్ అయిపోయింది.ఇవన్నీ కాకుం డా ఎవరు పట్టించుకోని..ఇంకో సర్వసాధారణ విషయం..రేడియేషన్ ఎఫెక్ట్.. మొబైల్ రేడియేషన్ తో పాటు..సిగ్నల్ టవర్ రేడియేషన్ ఆరోగ్యంపై తీవ్ర ప్ర భావం చూపిస్తుంది.ఒక డివైజ్ తో..మరో డివైజ్ ను



అనుసంధానించాలంటే నెట్ వర్క్ చాలా అవసరం.మొబైల్ ఫోన్ల వినియోగంలో నెట్ వర్క్ టవర్లు కూడా అంతే అవసరం.మొబైల్ ఫోన్ల నెట్ వర్క్ కోసం టెలికాం కంపెనీలు వివిధ ప్రాంతాలలో అవసరాన్ని బట్టి టవర్లను ఏర్పాటు చేస్తుంటాయి.నెట్ వర్క్ల విషయంలో రేడియేషన్ టవర్స్..మొబైల్ నుంచి వస్తుంది.వినియోగదారులు మొబైల్ నెట్ వర్క్ టవర్ రేడియేషన్ ను చెక్ చేసే అవకాశం లేదు. కానీ మొబైల్ ఫోన్లో మాత్రం రేడియేషన్ చెక్ చేసుకునే అవకాశం ఉంది.టవర్ రేడియేషన్ ప్రత్యక్షంగా ఉండకపోయినప్పటికీ శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.మొబైల్ ఫోన్ 24 గంటలపాటు అందుబాటు ఉంటే..రేడియేషన్ ప్ర భావం రెండింతలు ఉంటుంది.వివిధ రకాల కంపెనీల మొబైల్ ఫోన్లు ప్రత్యేక మైన..తరంగాలను విడుదల చేయడం కారణంగా సాధారణ జీవితానికి హా నికరంగా మారి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.మొబైల్ రేడియేషన్ కారణంగా..మానసిక కుంగుదలతో పాటు..ఎన్నో ప్రాణాంతక వ్యాధులు కూ డా వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.మొబైల్ ఫోన్ లో రే డియేషన్ చెక్ చేయాలనుకుంటే..మొబైల్ నుంచి..స్టార్ యాష్ 07 యాష్.. నెంబర్ కు డయల్ చేయాలిసీ ఉంటుంది.ఈ నెంబర్ ను డయల్ చేసిన తరు వాత మొబైల్ స్క్రీన్ పై హెడ్ బాడీకి సంబంధించిన రేడియేషన్ స్థాయిని చూపిస్తుంది.రేడియేషన్ తో ఆరోగ్య సమస్యలు..మొబైల్ రేడియేషన్ వలన బ్రెయిన్ క్యాన్సర్..కంటి సమస్యలు..ఒత్తిడి..న్యూ రో డేజెన రేటీవ్ సమస్యలు..హార్ట్ ఎటాక్..సంతాన ఉత్పత్తి..వినికిడి వంటి స మస్యలకు కారణం అవుతుంది.ఎయిమ్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్..(ఐ.సి.ఎం.ఆర్ )చేసిన ఒక అధ్యయనములో మొబైల్ రేడియేషన్ అ నేది..ఒక వ్యక్తి చెవిటి..ఇంకా నంపుసకత్వానికి కూడా కారణం అవుతుందని పేర్కొంది.స్యార్ ప్రకారం ఏదైనా స్మార్ట్ ఫోన్..ఇతర స్మార్ట్ డివైజ్ రేడియేషన్ లో కిలో గ్రాముకు1.6 వాట్స్ కు మించి ఉండకూడదని నిబంధనలున్నాయి. ఈ నియమము శరీరం నుంచి డివైజ్ 10.యం..యం..దూరానికి కూడా వర్తిస్తుంది.ఫోన్ లో మాట్లాడడం లేదా..జేబులో పెట్టుకునే మొబైల్ రేడియేషన్ పరిమితి మించి ఉన్నట్లయితే అది ఆరోగ్యానికి ప్రమాదకరంగా గుర్తించాల్సి ఉంటుంది.ఫోన్ ఎసెనన్స్ వ్యాల్యూ కిలో 1.6 వాట్స్ మించి ఉంటే వెంటనే ఆ ఫోన్



ను మార్చాల్సి ఉంటుందని..లేకపోతే ప్రాణాంతక వ్యాధులు బారిన ప డే అవకాశం ఉంటుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.నివారణ ఒకటే మార్గం.. టెక్నాలజీ నిపుణుల సూచనల మేరకు ఏదైనా డివైజ్ పూర్తిగా రేడియేషన్ మి నహాయింపు ఉండదు.రేడియేషన్ ఎఫెక్ట్ కొంత మేరకే నివారించవచ్చు.మొ బైల్ ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు మాట్లాడితే మొబైల్ రేడియేషన్ పది రెట్లు పె రిగే అవకాశం ఉంది.మొబైల్ నెట్ వర్క్ సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు..బ్యా టరీ తక్కువ ఉన్నట్లయితే వీలైనంత మొబైల్ లో మాట్లాడకపోవడమే ఉత్త మమని..నిపుణులు చెబుతున్నారు..హెడ్ ఫోన్ ఉపయోగిస్తే శరీరముపై రేడి యేషన్ ప్రభావము కొంతమేరకు తగ్గుతుందని వైద్యులు టెక్నాలజీ నిపుణు లు సూచిస్తున్నారు.మొబైల్ ఫోన్ వాడకం తగ్గిస్తేనే మేలు.డాక్టర్ భూక్యా రాములు.ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి.వీలైనంత స్మార్ట్ ఫోన్ల వాడకాన్ని తగ్గిస్తేనే మేలు..అవసరాన్ని బట్టి ఉపయో గించుకోవాలి.నిత్యం చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం మంచిది కాదు.రేడి యేషన్ ప్రభావం తీవ్రముగా ఉంటుంది.బిజీ జీవితంలో సెల్ ఫోన్ లేని ప్రజ లు ప్రస్తుతం లేరు.టవర్లు..మొబైల్ ఫోన్ల నుంచి వచ్చే రేడియేషన్ ప్రభావంతో ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# గౌడ సామాజిక వర్గాన్ని దూషించిన అబ్బయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ - మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్



**మర్రిగూడడిసెంబర్ 20 ప్రభాతవార్త:**

ఏరుకొండ అబ్బయ్య అనే వ్యక్తి గౌడ సామాజిక వర్గాన్ని అత్యంత అవమానకరంగా "లంజా కొడుకులు" అంటూ దూషిస్తూ మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన చర్య అని మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆయన వెంటనే బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫస్ట్ విడత సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి ఓటమి చెందిన ఏరుకొండ అబ్బయ్య, గౌడ సామాజిక వర్గం ఓట్లు వేయలేదని ఆరోపిస్తూ ఈ విధంగా దూషణలకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఈ మాటలు ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తితో ఫోన్ సంభాషణలో దూషిస్తూ మాట్లాడినట్లు రికార్డు అయి, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని తెలిపారు. ఈ ఘటనను నిరసిస్తూ ఈరోజు మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఏరుకొండ అబ్బయ్యపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి గౌడ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో పలువురు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఐతగోని మారయ్య గౌడ్, ఐతగోని అశోక్ గౌడ్, చెరుకు యాదగిరి గౌడ్, చెరుకు రమేష్ గౌడ్, ఐతగోని శివ గౌడ్, వీరమల్ల శివ గౌడ్, ఐతగోని అనిల్ గౌడ్, ముద్దం శ్రీను తదితరులు.పాల్గొన్నరు:

# బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి కారణమైన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

### బీఆర్ఎస్ నాయకుడు నడిమింటి శ్రీను డిమాండ్



**మర్రిగూడ డిసెంబర్ 20ప్రభాతవా**

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా నడిమింటి కలమ్మ, నడిమింటి శ్రీను పోటీ చేశారు. అయితే, బీఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపుకు సహకరించిన వ్యక్తుల కారణంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని బీఆర్ఎస్ నాయకుడు నడిమింటి శ్రీను ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బీఆర్ఎస్ పార్టీ సభ్యులమని చెప్పుకుంటూ, లోపలగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసి, డబ్బులు పంపిణీ చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమయ్యారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ముసుగులో ఉండి కాంగ్రెస్ నాయకుల్లా వ్యవహరించి తనను మోసం చేశారని అన్నారు. ఇలాంటి చర్యలు ఇదే మొదటిసారి కాదని, గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా ఇదే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమికి కారణమయ్యారని గుర్తు చేశారు. ఈ విషయం గ్రామ ప్రజలందరికీ తెలుసని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ పార్టీకి పని చేయకుండా, పార్టీకి నష్టం కలిగిస్తున్న ఇటువంటి వ్యక్తులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ పెద్దలను చేతులెత్తి నమస్కరిస్తూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: వార్డు సభ్యులు అంబళ్ల భవాని రవి, జిల్లా సరిత రాజు, సిరగోని సుమతి రవి, ఐతరాజు రమేష్, నడిమింటి రాజేశ్వరి రవి, పెంబళ్ల శేఖర్, బీఆర్ఎస్ నాయకులు గొరిగే రమేష్, నడిమింటి యాదయ్య, పూలమ్మ, కాస శంకర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# లాకప్ డెత్ ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై నే

### బడుగు బిడ్డ కనుకనే సిఐని సస్పెండ్ చేశారు..

### కేసు నీరుగారిచేందుకు కొనసాగుతున్న కుట్ర.

### మందకృష్ణ మాదిగ..

**...... కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారుల అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు ఎస్సై బలమైన సామాజిక వర్గం కావడం వల్లనే కేవలం ఎస్ పి ఆఫీస్ కు అటాచ్ చేసి, బీసీ అయిన రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని విమర్శించారు. రాజేష్ కేసులో తాము కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ



కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్నా చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్కార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా ఆధిపత్య కులానికి చెందిన వ్యక్తితో పోస్టుమార్టం ఎందుకు చేశారని ప్రశ్నించారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై వెళ్లి పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారో, పోస్టుమార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణానికి చెందిన వీడియో గ్రాఫర్ తో ఎందుకు వీడియో తీయించారని ప్రశ్నించారు. ఆదిపత్య సామాజిక వర్గం కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్య కేసులో అధికార పార్టీ నేతలు పెదవి విప్పకపోవటం దురదృష్టకరమన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే ఎందుకుమౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. వారు రేపు మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు ఎలాఅడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లాకప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు. లేనిపక్షంలో తాము ఇప్పటి వరకు శాంతియుతంగా నిరసన తెలిపామని, ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.